ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 1 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 134 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మహిళల భద్రత కోసం వివిధ పథకాలు అమలు



రూ.13,412కోట్లు ఖర్చు చేస్తోందన్న కేంద్రమంత్రి బండి

## కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్ సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్

బతుకమ్మ చీరల పేరుతో సూరత్ చీరల్లో కమిషన్
నిఖిత్ జరీన్‌కు ఉద్యోగం అంటూ మోసం చేశారు
సమగ్ర ప్రణాళికతో హైదరాబాద్ అభివృద్ధి
స్కిల్ వర్సిటీ..స్పోర్ట్స్ వర్సిటీల ఏర్పాటు
యువతను తీర్చిదిద్దేలా ప్రణాళికలు
ముచ్చర్లను మరో నగరంగా అభివృద్ధి
ఫార్మా విలేజీలను తీర్చిదిద్దుతాం
చీల్చి చెండాడుతానంటే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌తో వచ్చా
అసెంబ్లీలో కెటిఆర్ వ్యాఖ్యలపై రేవంత్ ఘాటు సమాధానం



**హైదరాబాద్,జూలై31(అక్షరం న్యూస్):**
తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై వాడీ వేడీ చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటలు తారాస్థాయికి చేరుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటైర్లు కురిపించారు. అలాగే రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బడ్జె అన్ని వర్గాలను మోసం చేసిందని... అందరినీ వెన్నుపోటు పొడిచిందని.. ఈ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతా అంటూ కేసీఆర్ హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై సిఎం రేవంత్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఎన్నికలై పోయాయి, ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించండి. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే.. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకుని వచ్చా అంటూ సీఎం సెటైర్ విసిరారు. అలాగే... కేటీఆర్‌కు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌లకు పోలిక ఉందని.. కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్, సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్ అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కు ఓపిక, సహనం ఉండాలని సలహా ఇచ్చారు. కేటీఆర్‌కు అనుకోకుండా పదవి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. సభను తప్పుదోవ పట్టించటానికి

## వయనాడ్ విపత్తులో 163కు చేరిన మృతులు

కొనసాగుతున్న సమాయక చర్యలు
ఆనవాళ్లు లేకుండా పోయిన పలు గ్రామాలు



తిరువనంతపురం,జూలై31: వయనాడ్ ప్రకృతి విపత్తులో కొందరు సురక్షితంగా బయటపడి మంగళవారం వేకువజామున జరిగిన విధ్వంసాన్ని గుర్తు చేసుకొని వణికిపోతున్నారు. కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు 163 మంది చనిపోయినట్లు కేరళ వైద్యారోగ్య శాఖ బుధవారం ఉదయం తెలిపింది. మరో 91 మంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో గాయపడిన సుమారు 191 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

## రాజకీయ చర్చలతో దద్దరిల్లిన అసెంబ్లీ

ఫిరాయింపులపై సబితతో ఫిర్యాదును ప్రస్తావించిన సీతక్క
తనను టార్గెట్ చేస్తున్నారంటూ సబిత ఆగ్రహం
సబిత మోసం చేసింది నిజమే అన్న సిఎం రేవత్
కాంగ్రెస్‌ను మోసం చేసిన ఘనత మీదే అన్న భట్టి
దళితుడు విపక్షనేత కాకుండా చేశారని ఆగ్రహం



**హైదరాబాద్,జూలై31(అక్షరం న్యూస్):**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మాటల యుద్ధంతో ద్దరిల్లింది. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చలో రాజకీయాలుఎ చోటు చేసుకున్నాయి. మొదట.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులుగా సుమారు గంటకుపైగానే సభ నడవగా ఆ తర్వాత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రస్తావన వచ్చింది. సభలో పార్టీ మార్పులపై వాడి వేడిగా చర్చ నడుస్తుండగా పెద్ద రచ్చే అయ్యింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఇద్దరూ కౌంటర్ల వర్షం కురిపించారు.మంత్రి సీతక్క భారాసపై ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలపై

## గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం



ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే

**హైదరాబాద్,జూలై31(అక్షరం న్యూస్):**
తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. ఆయనతో ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్‌లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం సిఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం మంత్రులు, పలువురు నేతలు అభినందనలు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. తరవాత గవర్నర్‌తో సిఎం, మంత్రులు గ్రూప్ ఫోటో దిగారు. ఆ తదుపరి హై టీలో విఐపిలు పాల్గొన్నారు. 1957 ఆగస్టు 15న జన్మించిన జిష్ణుదేవ్ వర్మ.. త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో భాజపాలో చేరారు. తెలంగాణ భాజపా నేత ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులుకాగా, ఆ రాష్ట్రానికి చెందిన నాయకుడు తెలంగాణ గవర్నర్‌గా రావడం విశేషం.


## హైదరాబాద్‌కు భారీ వర్ష ముప్పు

ఆగస్ట్ మాసాంతంలో అతి వర్షాలు
ఐఎండీ అధికారుల హెచ్చరిక



## సబితక్కపై అనుచితంగా మాట్లాడలేదు

నేనెవరి పేర్లు అసెంబ్లీలో ప్రస్తావించలే
గతంకన్నా మిన్నగా ..ప్రజాస్వామ్యంగా సమావేశాలు
మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



## అరచేతిలో స్వర్గం చూపేలా బడ్జెట్

అనిశ్చితి నుంచి అభివృద్ది దిశగా పదేళ్ల పాలన
అప్పులే కాదు..సంపద సృష్టించి ఇచ్చాం
కరోనాతో కొంత ఇబ్బంది పడ్డ మాట వాస్తవం
బట్ట కాల్చి మీద వేసేలా కాంగ్రెస్ పాలన
ద్రవ్య వినిమయ చర్చలో కెటిఆర్



# కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫిషియల్ సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్

కేటీఆర్‌కు ఇచ్చిన సమయాన్ని వినియోగించు కోవడానికి
చూస్తున్నారని మండిపడ్డారు. సూచనల రూపంలో మోసాన్ని ప్రజల మెదళ్లలో కుక్కే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల మీ పాలనలో మీ అనుభవాలు మాకు ఉన్నాయి.. ప్రజలకు అనుభవాలు ఉన్నాయి. మీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారు అని అన్నారు. పది నెలలు నిండని ప్రభుత్వంపై వందల ఆరోపణలు చేస్తున్నారన్నారు. బతుకమ్మ చీరలు సిరిసిల్ల నేతన్న కార్మికులు తయారు చేశారా? సూరత్ నుంచి తెచ్చారా? అని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల పథకంలో అవినీతి జరిగిందన్నారు. నేత కార్మికులకు పని కల్పించామంటూ అబద్ధాలు చెప్పారని తెలిపారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే తాము చెల్లించామన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారని.. సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కమిషన్ కొట్టేశారని ఆరోపించారు. ఎయిర్ పోర్టుకు ఎంఎంటీఎస్ సౌకర్యం కల్పిస్తామని కేంద్రం చెబితే వద్దని కేసీఆర్, కేటీఆర్ తిరస్కరించారన్నారు. ఎంఎంటీఎస్‌ను విమానాశ్రయం వరకు వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. దీనివెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికి తెలియాలన్నారు. తామెప్పుడు పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పలేదని... హుస్సేన్‌సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లలాగా మార్చుతామనలేదని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ రేపు ప్రారంభిస్తామన్నారు. టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నామని... ప్రపంచస్థాయి వైద్యం హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్‌లో అన్ని స్టేడియంలు,ఆట స్థలాలు తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయన్నారు. ఒలింపిక్స్‌లో కాంస్యం వస్తేనే వందకోట్ల మంది సంబరపడే పరిస్థితి ఉందన్నారు. నిఖత్ జరీన్‌కు ఉద్యోగం ఇస్తామని చెప్పి గత బీఆర్ఎస్ సర్కార్ ఇవ్వలేదని మండిపడ్డారు. మహమ్మద్ సిరాజ్‌కు గ్రూప్1 ఉద్యోగం ఇస్తున్నామని తెలిపారు. ఫార్మాసిటీ అని వాళ్లన్నారని.. తాము ఫార్మా విలేజ్‌లు అంటున్నామని తెలిపారు. వేలఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితం అవుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సికింద్రాబాద్, హైదరాబాద్, సైబరాబాద్‌లతో పాటు నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చర్లలో గొప్ప నగరం సృష్టిస్తున్నామని వెల్లడించారు. ముచ్చర్లలో నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మన భవిష్యత్ నగరంగా ముచ్చర్ల కాబోతుందన్నారు. మెట్రో సౌకర్యం కూడా కల్పిస్తాం పెట్టుబడులు ఎవరు పెట్టాలన్నా ముచ్చర్లకి రావాలని కోరారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఒక్క పాలసీ ఏమైనా ఉందా? అంటూ ప్రశ్నించారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీ, ఐటీ, ఎక్విటీ పాలసీలు తీసుకొస్తామని సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# వయనాడ్ విపత్తులో 163కు చేరిన మృతులు

వయనాడ్‌లో విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లా మెప్పడి, మండక్కై, చూరాల్‌మల, అట్టామల, నూల్‌పుజా గ్రామాల్లో సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. కొండ చరియలు విరిగిపడి గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. మరోవైపు ఈ గ్రామాల్లోని టీ, కాఫీ తోటల్లో పనిచేసే 600 మంది వలస కూలీల ఆచూకీ దొరకడం లేదని సమాచారం. సోమవారం అర్ధరాత్రి సమయంలో గ్రామస్థులంతా నిద్రలో ఉండగా ఒక్కసారిగా కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో కొండ ప్రాంతం విధ్వంసమైంది. ఇళ్లన్నీ నేలమట్టమయ్యాయి. బురద మట్టిలో కూరుకుపోయిన గ్రామస్థులు ఆ మట్టిలోనే కలిసిపోయారు.
తొలుత
మండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న సహాయక సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంత మంది బాధితులను సమీపంలోని చూరాల్‌మలలోని వెల్లారిమల పాఠశాలవద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పంపించారు. మంగళవారం తెల్లవారు జామున 4.10 గంటలకు ఈ పాఠశాల సమీపంలో మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కూరుకుపోయాయి. అనేక వాహనాలు అందులో ఇరుక్కుపోయాయి. చూరాల్‌మల గ్రామంలోని కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది. మండక్కైలో మంగళవారం మధ్యాహ్నం మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలపై సుదర్శన్ అనే డ్రైవర్ తన అనుభవాలను వివరించారు. మంగళవారం తెల్లవారుజామున 1.30 గంటలకు మెలకువ వచ్చింది. ఎప్పుడూ వినని నీటి ప్రవాహన శబ్దాలు వినిపించాయి. వెంటనే లేచాను. కరెంటు లేదు. చుట్టూ చీకటి అలుముకుంది. ఇన్వర్టర్ కూడా పని చేయడం లేదు. ఇంట్లో ఉన్న పరిస్థితి చూస్తే అది నీటిలో కొట్టుకు పోయిందని అర్థమైంది. ఇంటి బయట ఉండాల్సిన నా జీపు తలుపులు పగలగొట్టుకొని ఇంట్లోకి వచ్చేసింది. ఇంట్లో ఉన్న చాలా వస్తువులు పూర్తిగా నీట మునిగిపోయి ఉన్నాయి. రెండు అడుగులు కూడా వేయడానికి లేని పరిస్థితి ఉంది. ఏదోలా బయటకు వచ్చి చూస్తే మొత్తం మట్టి దిబ్బలే కనిపించాయని అన్నారు.
వాయనాడ్‌లోని చూరల్‌మలలో ఉంటున్న సుదర్శన్ డ్రైవర్‌గా వర్క్ చేస్తున్నాడు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల గురించి పొరుగు వారితో మాట్లాడుతూ ఏం జరుగుతుందో అని భయపడ్డారు. అనుకున్నట్టే ఆ రాత్రి భయానక వాతావరణం వాళ్లకు అనుభవంలోకి వచ్చింది. మొదట ముండక్కై పట్టణాన్ని కొండచరియలు ముంచేశాయి. తర్వాత చూరల్‌మల గ్రామాన్ని కమ్మేశాయి. సుదర్శన్ భయపడింది వాళ్ల అమ్మ భవానీ కోసం. ఆమె క్యాన్సర్ రోగి. తన ఇంట్లో మరికాసేపు ఉంటే కచ్చితంగా తామూ మునిగిపోతామని గ్రహించి సుదర్శన తన తల్లిని తీసుకొని అతి కష్టమ్మీద టెర్రస్‌పైకి వెళ్లాడు. 'ఆ క్షణంలో మా అమ్మను రక్షించుకోవాలనే ఆలోచన ఒక్కటే నా బుర్రలో తిరుగుతోంది. ఎక్కడి వెళ్లాలో కూడా తెలియలేదు. మేడపై నుంచి ఆ భయానక దృశ్యాలు చూస్తూ వణికిపోయారు సుదర్శన్, వాళ్ల అమ్మ. సాయం చేసేందుకు కూడా వాళ్లకు ఎవరూ కనిపించలేదు. సాయం కోసం ఎదురు చూడటం.. వరద వస్తే కొట్టుకుపోవడంతో తప్ప వేరే దారి వాళ్లకు లేదు. 'చూరల్‌మల నది మా ఇంటి వెనుక 400 మీటర్ల దూరంలో ప్రవహిస్తుంది. మా ఇంటి చుట్టూ నదీ ప్రవాహమే కనిపించింద. ఇరుగు పొరుగు ఇళ్లు నీటిలో కొట్టుకు పోతున్నాయి. అప్పుడు మా అమ్మతో ఒకటే చెప్పాను. 'ఈ ప్రపంచంలో మనకు నూకలు చెల్లాయని... తర్వాత మన ఇల్లే కొట్టుకుపోవచ్చని అన్నాను.'అని సుదర్శన గుర్తు చేసుకున్నాడు. చుట్టుపక్కల ఇళ్లు కొట్టుకుపోతున్నా.. సుదర్శన ఇల్లు మాత్రం ప్రకృతి విధ్వంసాన్ని తట్టుకొని నిలబడింది. మొత్తం మూడుసార్లు కొండచరియలు విరిగిపడినా వాళ్లు సురక్షితంగా బయటపడ్డారు. వారికి సమీపంలో ఉంటే ఓ కుటుంబంలోని 11 మంది సభ్యులు కనిపించకుండా పోయారు. తను ప్రమాదంలో ఉంటున్న సుదర్శన కొందరిని రక్షించగలిగాడు. సాయం చేయాలని కేకలు వేసిన వారి ఇంటిపైకి నిచ్చెనతో వెళ్లి వారిని తన ఇంటి డాబాపైకి తీసుకొచ్చాడు. ఇలా 20 మందిని రక్షించాడు. సుదర్శన ఇంటితోపాటు జీవనోపాధి అయిన జీపు కూడా పోయింది. ఇప్పుడు లైఫ్‌ను మొదటి నుంచి స్టార్ట్ చేయాలని సుదర్శన్ అంటున్నాడు.

# హైదరాబాద్‌కు భారీ వర్ష ముప్పు

**హైదరాబాద్,జూలై31(అక్షరం న్యూస్):**
: భాగ్యనగరానికి వరదల ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. జులైలో భారీ వర్షాలతో అల్లాడిన హైదరాబాద్ వాసులకు మరో గండం పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. ఆగస్టు నెలలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అధికారులు బుధవారం తెలిపారు. ముఖ్యంగా ఆగస్టు చివరిలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి 30 మధ్యకాలంలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాల కారణంగా అసిఫాబాద్‌లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటివరకు హైదరాబాద్‌లో 282.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అంటే సాధారణం (280.7 మిల్లీమీటర్ల) కంటే స్వల్పంగా ఎక్కువ వర్షపాతం నమోదైందన్నమాట. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ఎ÷-లానింగ్ సొసైటీ డేటా ప్రకారం జూన్ మొదటి రెండు వారాల్లో భారీ వర్షాలు కురిశాయి. జూన్ చివరి వారంలో అధిక వర్షపాతం నమోదైంది. జులైలో సాధారణం నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. జులై చివరివారంలో లోటు వర్షపాతం నమోదైంది. ఇక తెలంగాణలో రానున్న 2 రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గడిచిన వారం పదిరోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి.రాష్ట్రవ్యాప్తంగా జలాశయాలన్ని నిండు కుండలను తలపిస్తున్నాయి. ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులు నిండుతుండటంతో అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. నిర్మల్, పెద్దపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల, హన్మకొండ, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, వరంగల్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి భువనగరి, మహబూబ్‌నగర్, నారాయణపేట, వికారాబాద్, నల్గొండ, నాగర్ కర్నూల్ జిల్లాలకు మోస్తరు వర్షసూచనను ప్రకటించారు. హైదరాబాద్‌లో రానున్న రెండ్రోజులపాటు వాతావరణం పొడిగా ఉంటుందని.. సాయంత్రం వేళల్లో చిరుజల్లులు కురుస్తాయని వివరించారు.

# అరచేతిలో స్వర్గం చూపేలా బడ్జెట్

**హైదరాబాద్,జూలై31(అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం చూపించింది.. బడ్జెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం పెట్టిందని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. శాసనసభలో ద్రవ్య వినిమయం బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. పదేండ్ల నాడు జూన్ 2014లో ఒక అనిశ్చిత పరిస్థితి ఉండేది. కానీ ఈ రోజు గర్వంగా చెప్పొచ్చు. సభకు ఇచ్చిన సోషియో ఎకానమిక్ అవుట్ లుక్‌లో తెలంగాణ గొప్ప రాష్ట్రంగా ఎదిగిందని పేర్కొన్నారు. 2022 మార్చి 15న ఇదే సభలో ప్రతిపక్ష హోదాలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం అయినప్పటికీ ప్రతి సంవత్సరం సంపద సృష్టిస్తున్నారు. రాష్ట్రాన్ని కరోనా అతాలకుతలం చేసినప్పటికీ ఆ దాడిని తట్టుకోని ఉత్పత్తిని, సంపదను పెంచడం జరిగిందన్నారు. అక్కడ కూర్చోగానే స్వరం మారింది. అయినప్పటికీ వారు ఇచ్చిన అవుట్ లుక్‌లోనే అన్ని విషయాలు వివరంగా చెప్పారు. ఇందులో వాస్తవాలు బయటపడ్డాయని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భారతదేశాన్ని సాదుతున్న రాష్ట్రాల్లో ఒకటి. ఉద్యమాలతో ఉదయించిన తెలంగాణ.. ఉజ్వల తెలంగాణగా ఎదుగుతుంది. ఇందులో రెండో మాట అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికలు లేవు. నాలుగున్నరేండ్ల పాటు కలిసిమెలిసి పని చేసుకోవాలి. మీకు ప్రజలు అవకాశం ఇచ్చారు. డిసెంబర్ 3న చెప్పాం.. పదేండ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు రుణపడి ఉంటామన్నాం. ప్రతిపక్ష పార్టీగా ఈ రాష్ట్ర ప్రజల బాగు కోరుతూ మీరు తీసుకునే నిర్ణయాత్మక నిర్ణయాలకు సహకారం అందిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. మొన్న కాంగ్రెస్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో.. శుష్క ప్రియాలు ..శూన్య హస్తాలు, గ్యారెంటీలకు టాటా.. లంకె బిందెల వేట, డిక్లరేషన్లు డీలా.. డైవర్షన్ల మేళా.., హామీ పత్రాలకు పాతర.. శ్వేత పత్రాల జాతర, నిరుద్యోగుల మీద నిర్బంధలు, జర్నలిస్టుల మీద దౌర్జన్యాలు, విమర్శిస్తే కేసులు..ప్రశ్నిస్తే దాడులు, నేతన్నల ఆత్మహత్యలు.. ఆటో అన్నల బలవన్మరణాలు, ఓట్లకు ముందు అభయ హస్తం.. ఓట్లు పడ్డాక శూన్య హస్తం, మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం.. బ్జడెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం, మూడు తిట్లు.. ఆరు అబద్దాలతో పొద్దున లేస్తే బట్ట కాల్చి మీద వేసే పనులు ఇందులో కనబడుతున్నాయని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల విషయంలో విమర్శ కోసం విమర్శ చేయొద్దు.. మీ ప్రభుత్వంలో కూడా కొన్ని డిపార్ట్‌మెంట్‌ల ఉద్యోగులకు ఇప్పటికీ జీతాలు అందలేదని గుర్తు చేస్తూ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చురకలంటించారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన సమయంలో మిగులు బడ్జెట్‌తో అప్పజెప్పితే అప్పులపాలు, అప్పులకుప్ప చేశారని కాంగ్రెస్ నేతలు అనడం సరికాదు. 2014లో రెవెన్యూ సర్ ప్లస్ రూ. 369 కోట్లు. 2022-23లో రెవెన్యూ సర్‌ప్లస్ రూ. 5,944 కోట్లతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పజెప్పాం. ఇది వాస్తవం కాదా..? మీరు ఇటీవల ప్రవేశపెట్టిన 2024 బ్జడెట్‌లో రెవెన్యూ సర్‌ప్లస్ 297 కోట్లు. తమకు రూ. 369 కోట్లతో అప్పజెప్పితే రూ. 5944 కోట్లతో అప్పజెప్పాం. ఇది తప్పా..? అప్పుల పాలైంది అని ఎలా అంటారు. జీతాలు ఇచ్చేందుకు అప్పులు తెస్తున్నామని ఆర్థిక మంత్రి అనడం సరికాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కరోనా మహమ్మారిని విశ్వమానవాళి ఎదుర్కోంది. 2019 చివరలో కరోనా వచ్చింది. 2020 మార్చిలో హైదరాబాద్‌కు వచ్చింది. అప్పట్నుంచి రెండేండ్ల పాటు ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది. అందుకే అప్పటిదాకా జీతాలు చక్కగా ఇచ్చాం. ఆ తర్వాత కొంత ఆలస్యం జరిగింది.
కరోనా వల్ల ఆర్థిక సంక్షోభం జరిగింది. కరోనా వల్ల ఆర్థిక నష్టం జరిగినప్పటికీ కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్‌కు ఇచ్చే డబ్బులు ఆపొద్దని చెప్పి వాటికి ఇచ్చాం. ఉద్యోగులకు కొందరికి జీతాలు ఆలస్యంగా ఇచ్చి ఉండొచ్చు. నిన్న సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే హరీశ్‌రాబు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ మెడికల్ ఆఫీసర్లకు 10 నెలలుగా జీతాల్లేవు అని చెప్పారు. విమర్శ కోసం విమర్శ చేయొద్దు. ఆలోచించండి అని కేటీఆర్ భట్టి విక్రమార్కకు సూచించారు. ప్పులు రెవెన్యూ రిసిట్స్‌కు లోబడి ఉన్నాయి. రెవెన్యూ సర్‌ప్లస్‌లో ఉన్నామంటే జీతాల కోసం అప్పులు చేసే పరిస్థితి లేదు. ఎస్‌వోటీఆర్‌లో అంటే సొంత వనరుల్లో తెలంగాణ టాప్‌లో ఉంది. దయచేసి తప్పు ప్రచారం మానుకోండి. 6 లక్షల 71 వేల కోట్ల అప్పు ఉందని దుష్ప్రచారం చేయడం సరికాదు. అప్పుల విషయంలో హరీశ్‌రావు వివరంగా మాట్లాడారు. గ్యారెంటీలు మాత్రమే ఇచ్చి వాటికి కట్టే అవసరం లేని వాటిని కూడా కలిపి బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలు అయిపోయాక కూడా ప్రతిపక్షంలో ఉండాల్సిన మోడ్‌లో ఉండకూడదు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నికర అప్పు కేవలం 3 లక్షల 85 వేల 340 కోట్లు మాత్రమే. సభను, ప్రజలను తప్పుదోవ పడట్టించే ప్రయత్నం చేయకండి అని కేటీఆర్ సూచించారు. పదేండ్ల ప్రస్థానంలో తెలంగాణ తన సొంత కాళ్ల మీద నిటారుగా నిలబడ్డది. అనేక మంది శాపనార్థాలను తట్టుకొని, సవాళ్లను అధిగమించి ఇవాళ తెలంగాణ సిరిసిపందలతో బారతదేశ భాగ్యరేఖలను మార్చే రాష్ట్రంగా అగ్రభాగాన నిలబడిందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆర్బీఐ గణాంకాలు నిజాలను నిగ్గు తేలస్తున్నాయి. సత్యాల మీద ముసుగులు వేయడం అంత సులభం కాదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. భారతదేశంలోనే తెలంగాణ 74 శాతం డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండించరత్ అగ్రభాగాన ఉన్నట్లు ఆర్బీఐ లెక్కలను సోషియో ఎకానమిక్ అవుట్ లుక్‌లో కోట్ చేశారు. ఈ విషయంలో మనం చాలా స్పష్టంగా ఇతర రాష్ట్రాలతో పోల్చితే మనం చాలా బెటర్‌గా ఉన్నాం. తెలంగాణలో రూపాయిలో కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ 47 పోతే 53 పైసలు అదనంగా ఉన్నాయి. కేరళలో 82 పైసలు, హర్యానాలో 81 పైసలు, పంజాబ్‌లో 79 పైసలు, వెస్ట్ బెంగాల్‌లో 69, ఏపీలో 61, రాజస్థాన్‌లో 59 పైసలు కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ కింద పోతున్నాయి. జాతీయ సగటు 56 పైసలు. కమిటెడ్ ఎక్స్‌పెండిచర్‌లో అత్యల్పంగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ 4వ స్థానంలో ఉంది. తిమ్మినిబమ్మి చేయొద్దని సూచిస్తున్నా. వడ్డీలు, జీతాల కోసం డబ్బులు సరిపోవట్లేదని వారు మాట్లాడడం సరికాదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ నాలుగు మొక్కలను నాటాలి..

ఖమ్మం/తల్లాడ జూలై 31 (అక్షరంన్యూస్)
పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వనమోత్సవం కార్యక్రమం తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ ఆవరణలో ఎంపీడీవో చంద్రమౌళి, ఈఓ కృష్ణారావు పంచాయతీరాజ్ సిబ్బంది తో కలిసి ఆయన మొక్కను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణం మరింత కలుషితం అయిందని ఇటువంటి పరిస్థితి నుంచి సమాజాన్ని పర్యావరణాన్ని సమతుల్యపరిచే వాతావరణన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని మనిషికో మొక్కను నాటి వాతావరణ సమతుల్యాన్ని పటిష్టం చేయాలని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నజీర్, బి. వెంకటేశ్వర్లు,ఫీల్డ్ ఆఫీసర్ రవికుమార్, చాంద్, శ్రీకాంత్,దారేల్లి బాబు,ఎల్లారావు, మల్లిక, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, రాములు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళల భద్రత కోసం వివిధ పథకాలు అమలు

న్యూఢిల్లీ,జూలై31: దేశంలో మహిళల భద్రత కోసం వివిధ పథకాలు, కార్యక్రమాల కింద కేంద్ర ప్రభుత్వం రూ.13,412కోట్లు ఖర్చు చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ లోక్ సభలో వెల్లడించారు. మహిళా భద్రతా పథకాల కింద మహిళలు, పిల్లలపై లైంగిక వేధింపుల కేసులను నిర్వహించే పరిశోధకులతోపాటు ప్రాసిక్యూటర్ల సామర్థ్యం పెంపొందించేందుకు శిక్షణ ఇచ్చే నిబంధన ఉందా?, ఏయే కార్యక్రమాలు అమలు చేస్తున్నారంటూ ఎంపీ నీరజ్ శేఖర్ అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ బదులిచ్చారు. ప్రధాని మోడీ ఆదేశాల మేరకు హోంమంత్రి ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దానికి సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి
సభలో వెల్లడించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. ఇంటర్ ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ కోసం రూ.3,375 కోట్లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ కోసం రూ.531.24కోట్లు, స్కీం ఫర్ మోడర్నైజేషన్ ఆఫ్ ఫోరెన్సిక్‌కు రూ.280 కోట్లు, జైళ్ల ఆధునీకరణకు రూ.950కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే రాష్ట్రాల సైన్స్ ఫోరెన్సిక్ లాబరేటరీల పటిష్టత కోసం రూ.106.75కోట్లు, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలు, ఫోరెన్సిక్ డేటా సెంటర్, 6 సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీల ఆధునికీకరణకు మరో రూ.354.25కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. లాగే సేఫ్ సిటీ ప్రాజెక్టు కోసం రూ.2,840కోట్లు, మహిళలకు శిక్షణ, సామర్థ్యం పెంపు కోసం రూ.76.5కోట్లు, పేద ఖైదీల కోసం రూ.60కోట్లు, మానవ అక్రమ రవాణా నిరోధక(యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్) యూనిట్ కోసం రూ.113.76కోట్లు, మహిళా హెల్ప్ డెస్కులకు రూ.164.2 కోట్లు, చండీగడ్‌లో డీఎన్ఏ ల్యాబ్ ఏర్పాటుకు రూ.42.84 కోట్లు, మహిళలు, చిన్నారులపై సైబర్ నేరాల నియంత్రణకు రూ.224.76కోట్లు, సెంట్రల్ విక్టిమ్ కాంపోజిషన్ ఫండ్ కోసం రూ.200కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. ఢిల్లీ పోలీస్ స్కీమ్ ఫర్ ప్రొవైడింగ్ ఫెసిలిటీ ఆఫ్ సోషల్ వర్కర్స్ , కౌన్సిలర్స్, న్యూ బిల్డింగ్ ఫర్ విమెన్ సెంట్రిక్ ఫెసిలిటీస్, స్పెషల్ నీడ్స్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ కోసం రూ.38.8కోట్లు, నేషనల్ ఫోరెన్సిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ పథకానికి రూ.2254కోట్లు, మొత్తంగా రూ.13,412కోట్లు మన అమ్మలు, అక్కలు, చె÷-లలెళ్లు, బిడ్డల కోసం కేంద్రం ఖర్చు పెడుతున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వివరించారు.

## సబితక్కపై అనుచితంగా మాట్లాడలేదు

**హైదరాబాద్,జూలై31(అక్షరం న్యూస్):**
తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మధ్య ఒక మినీ యుద్ధమే నడిచింది. ఈ క్రమంలో.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా కొన్ని విషయాలను పంచుకున్నారు. మోసం అనే పదానికి ప్రత్యామ్నాయం సబిత అని భట్టి చెప్పారని సీఎం తెలిపారు. సబితక్క కోసం ప్రచారానికి పోతే తన మీద కేసులయ్యాయని సీఎం గుర్తుచేసుకున్నారు. అక్కల మాటలు నమ్మి నేను మోసపోయానని కేటీఆర్‌కు చెప్పానని, వాళ్ల పేర్లు చెప్పలేదుగా అని అన్నారు. తనను కాంగ్రెస్‌లోకి రమ్మని చెప్పిన సబిత అక్క తనకు అండగా ఉండాల్సింది పోయి పార్టీ మారిందని, తాను మాట్లాడిన దాంట్లో అన్ పార్లమెంట్ భాష లేదని, తాము అసెంబ్లీని డెమోక్రటిక్‌గా నడుపుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇంకా చాలా విషయాలను సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. ఆ విషయాలు ఆయన
సభలో చాలా టైం ఇచ్చినా... అవకాశం ఇవ్వలేదు అంటున్నారు.. సబితక్కకు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇచ్చాము.. అక్క వ్యక్తిగతంగా మాట్లాడినందుకే, నేను మిగతాది పూర్తి చేసిన.. కేసీఆర్, హరీష్ ఎందుకు దుమ్మాకొట్టారు... సబితక్క ఇంత ఆవేదన చెందితే కేసీఆర్, హరీష్ రావులు సభలోకి రావాలిగా, మాట్లాడాలి గా.... కేటీఆర్, హరీష్ రావులు మేమే చాలు అన్నప్పుడు, ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్‌ను తీసేయ్యండి.. అసెంబ్లీలో ఇంత చర్చ ఉమ్మడి రాష్ట్రంలో కూడా జరగలేదు... నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎమ్మెల్యేగా ఉన్నాను.. కానీ ఇప్పుడు నడుస్తున్న అసెంబ్లీ డెమొక్రసీగా నడుస్తోంది..
కేంద్ర ప్రభుత్వ బడ్జెకు అనుబంధంగా రాష్ట్ర బడ్జెట్ ఉంటుంది.. సభలో సస్పెన్షన్ ఉండొద్దన్నదే మా ఆలోచన.. అవసరాన్ని బట్టి ఎమ్మెల్యేల సభ్యత్వం కూడా రద్దు కావొచ్చు.. గతంలో కోమటి రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వాలు రద్దు చేశారు. దేనికైనా సమయం సందర్భాన్ని బట్టి ఉంటుంది.. మేము ఇంకా మార్షల్స్‌ను కూడా వాడటం లేదు.. ఈ మధ్యలో నాతో కలిసి 10 నుంచి 12 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీ తాగారు.. కలవడం, టీ తాగడం అనేది రాజకీయాలకు సంబంధం లేదు.. పొత్తులో ఎంతో మంది సీట్లు కోల్పోయారు.. అందులో భాగంగానే సబితక్క కొడుకుకు టికెట్ రాకపోవచ్చు..అని అన్నారు.

## రాజకీయ చర్చలతో దద్దరిల్లిన అసెంబ్లీ

అనర్హత వేటు వేయాలని భారాస నేతలు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఆ ఫిర్యాదు పత్రాన్ని కాంగ్రెస్‌లో గెలిచి భారాసలోకి వచ్చిన సబితా ఇంద్రారెడ్డితో ఇప్పించారని ఎద్దేవా చేశారు. భారాస వాళ్లు రాజీనామా చేయించి ఎమ్మెల్యేలను చేర్చుకున్నారా అని ప్రశ్నించారు. ఈక్రమంలో సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు తనను టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డిని.. ఓ అక్కగా కాంగ్రెస్‌లోకి సంతోషంగా ఆహ్వానించినట్లు గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డికి నాపై ఎందుకు కక్ష?. ఆరోజు పార్టీలోకి వచ్చినప్పుడు కాంగ్రెస్ ఆశాకిరణం అవుతావని చెప్పాను. సీఎం అవుతావని కూడా చెప్పాను. మనస్ఫూర్తిగా ఆశీర్వదించాను అని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సబితక్క నన్ను పార్టీలోకి ఆహ్వానించిన మాట వాస్తవం. వ్యక్తిగతంగా జరిగిన సంభాషణ సభలో చెప్పారు. సబిత సభలో ప్రస్తావించారు కాబట్టే.. అప్పుడు జరిగిన పరిణామాలు సభలో చెప్పాలి. 2019లో మల్కాజిగిరిలో పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే అండగా ఉంటానని సబితక్క మాట ఇచ్చారు. కాంగ్రెస్ నన్ను అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే ఆమె భారాసలో చేరారు. అధికారం కోసం కాంగ్రెస్‌ను వదిలి భారాసలో చేరి మంత్రి పదవి తీసుకున్నారు. తమ్ముడిగా నన్ను మోసం చేశారు కాబట్టే ఆమెను నమ్మవద్దని కేటీఆర్‌కు చెప్పా. మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే గెలిపించే బాధ్యత నాదే అని సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. నేను చెప్పింది నిజమో.. కాదో.. సబితక్క గుండె మీద చేయి వేసుకుని చెప్పాలని రేవంత్ చెప్పారు. ఈ క్రమంలో కేటీఆర్ వెనకాల ఉన్న అక్కల మాట వినొద్దని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం తెలిపారు. వెల్ లోకి దూసుకొచ్చి ఆందోళన చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఏ పార్టీ నుంచి ఏ పార్టీలోకి వచ్చారని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిని తమ్ముడిగా పార్టీలోకి ఆహ్వానించానన్నారు. సీఎం రేవంత్ పదే పదే ఎందుకు టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే స్పీకర్ కలుగజేసుకుని సభా నాయకుడిని అగౌరవ పరుస్తున్నారని సబితకు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్‌లో సబితా అనుభవించిన పదవులు మొత్తం అన్నీ ప్రస్తావించారు. '2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అనేక పదవులు ఇచ్చింది. కానీ.. సబితా ఇంద్రారెడ్డి పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరి మోసం చేశారు. ఒక దశాబ్ద కాలం సబితకి మంత్రి పదవి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే సబిత బీఆర్ఎస్‌లోకి వెళ్ళారు. కాంగ్రెస్ నన్ను సీఎల్పీ లీడర్ చేస్తే నా వెనక ఉండాల్సింది పోయి పదవి కోసం సబిత పార్టీ మారారు. ఓ దళితుడికి ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేసేందుకు సబిత పార్టీ పదవి వెళ్లారు. పార్టీలు మారి, ప్రజాస్వామ్యాన్ని కూని చేసింది గాక ఇప్పుడు ఏదో మాట్లాడుతున్నారు. అసలు సబిత ఎందుకు బాధపడుతున్నారో అర్థం కావడం లేదు' అని భట్టీ ప్రశ్నలు, అంతకుమించి విమర్శల వర్షం కురిపించారు. ఈ క్రమంలోనే స్పీకర్ ఒకింత ఆగ్రహానికి లోనయ్యారు. 'కేటీఆర్ గారు రెచ్చగొట్టడమే మన పనా..?' అంటూ కోపంగా స్పీకర్ మాట్లాడారు. చర్చ పక్కదోవ పట్టడంతో స్పీకర్ సభను వాయిదా వేశారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**ఖమ్మం/ తల్లాడ జూలై 31 (అక్షరంన్యూస్)**
పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ కమిషనరేట్ లో గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి నిర్మించిన వసతి గదులను పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. విధినిర్వహణలో భాగంగా జిల్లా హెడ్ క్వార్టర్స్ కు వచ్చే సమయంలో సిబ్బంది తమకు విశ్రాంతి గదులు లేక ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టి తీసుకవచ్చిన నేపధ్యంలో విశ్రాంతి గదులను నిర్మించడం జరిగిందని తెలిపారు. 24/7 విధులు నిర్వహించే సిబ్బందికి విశ్రాంతి ఎంతో అవసరం అని దానికి అనుగుణంగా బెడ్స్ తో కూడిన విశ్రాంతి గదులు నిర్మించడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో పోలీస్ సిబ్బందికి అవసరమైనా మౌలిక సదుపాయాలు, సౌకర్యాల కల్పనకు మరిన్ని చర్యలుతిసుకోవడం జరుగుతుందన్నారు. విధినిర్వహణలో మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగాఇటీవల పోలీస్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్, హెూంగార్డు కార్యాలయం, క్లూస్ టీమ్‌కార్యాలయం సందర్శించారు.
కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) విజయబాబు, ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, అప్పలనాయుడు, సురేష్, నాగేశ్వరరావు, సాంబశివరావు, నాగులుమీరా తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా మైదానమా.. లేక డంపింగ్ యార్డునా ?

**చెత్త కుప్పలకు నిలయంగా మారిన చిన్నకిష్టపురం క్రీడా ప్రాంగణము...**
**మురుగునీటితో వర్షపునీరు కలిసి దుర్గంధం వెదజల్లుతున్న క్రీడా ప్రాంగణము...**

**క్రీడా మైదానం పరిశుభ్రతకు చర్యలు చేపట్టాలి...**








క్రీడాప్రాంగణంలో చెత్త కుప్పలను, మురుగు నీటి ని తొలగించి, క్రీడాకారులకు అనువుగా మార్చాలని ఇందుకు ఎంపీడీఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి చర్యలు చేపట్టాలని క్రీడాకారులు, యువకులు, విద్యార్థులు కోరుతున్నారు.

**మహబూబాబాద్ /గార్ల /జులై 31/అక్షరం న్యూస్...**

విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వంలో ఊరురా క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు.ఇందు కోసమం రు. లక్షల్లో వ్యయం చేశారు. కానీ నేడు క్రీడా ప్రాంగణాల నిర్వహణ పట్టించుకోకపోవడంతో, క్రీడామైదానము ఆటలకు అనువుగా లేకపోవడంతో నిర్దేశిత లక్ష్యం నెరవేరడం లేదు. వివరాలలోకి వెళితే, మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, చిన్నకిష్టపురం గ్రామపంచాయతీ లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం మురుగు నీరు, చెత్త కుప్పలకు నిలయంగా మారిపోయింది. మురుగు నీటికి, వర్షపు నీరు కలిసి భరించరాని దుర్వాసన వస్తుంది. క్రీడాప్రాంగణం డంపింగ్ యార్డుగా మారిపోయి, క్రీడాకారులకు అసౌకర్యంగా మారిపోయింది. క్రికెట్, వాలిబల్ తోపాటు,వ్యాయమం చేసేవారికి అనువుగా ఉన్న క్రీడా ప్రాంగణం వర్షపు నీరు నిలిచి, ఎక్కువ రోజులు పాటు నీరు నిల్వ ఉండటం వల్ల పాచిపట్టి దుర్వాసన వెదజల్లడంతోపాటు క్రీడాకారులు, యువకులు, విద్యార్థులు జారీ కింద పడే ప్రమాదం ఉంది. అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా క్రీడా ప్రాంగణం కాస్త డంపింగ్ యార్డు గా మార్చివేసినారు. తక్షణమే

## పారిశుధ్యంపై పట్టింపేది...

**ప్రత్యేకధికారుల పాలనలో పడకేసిన పారిశుధ్యం...**
**దుర్వాసన,ఈగలు,దోమలతో అవస్థలు పడుతున్న ప్రజలు...**





**మహబూబాబాద్ /గార్ల /జులై 31/అక్షరం న్యూస్...**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,దానికి తోడు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయి. గ్రామాల్లో పారిశుధ్య పనులపై పట్టించుకోని సంబంధిత అధికారులు. ప్రత్యేక అధికారులు ఎప్పుడు గ్రామాల్లో విధులకు హాజరవుతున్నారో అడిగే దిక్కే లేకుండా పోయింది. పంచాయతీ కార్యదర్శులకు సమస్యలు చెప్పుకున్నా అవి పరిస్కారం కాకపోవడం తో కార్యదర్శులకు చెప్పుకోవడం ప్రయోజనం లేదని ప్రజలు వాపోతున్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల వ్యాప్తంగా కొన్ని గ్రామపంచాయతీ లలో మురికి కాలువల వ్యర్థాలను తీసి రోడ్లపై వేయడంతో దుర్వాసన,దోమలు ఈగల ప్రభావం వలన డెంగ్యూ,టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు, సిబ్బందిపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టి, విధి లైట్లు ఏర్పాటు చేయాలనీ, దోమల మందులు పిచికారీ చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

# వాటర్ ప్లాంట్ నీటి శుద్ధతపై పట్టింపులేవి?

**అపరిశుభ్ర క్యాన్లలో సరఫరా...**
**చూసి చూడనట్లు వ్యవహారిస్తున్న అధికారులు...**



**మహబూబాబాద్ /గార్ల /జులై 31/అక్షరం న్యూస్...**

వాడకో వాటర్ ప్లాంటు వెలసి రోజంతా రయ్యరయ్యమని ఆటోలలో క్యానుల నింపుక పట్టణ గల్లీల మొదలు పల్లెలదాకా నీటిని నిర్ణీత రేటు కంటే ఎక్కువ మొత్తానికి అమ్ముతూ కొందరు సొమ్ముచేసుకుంటున్నారు. కాగా మండల కేంద్రాలలో మొదలు పల్లెలలో కూడా ఎటువంటి అనుమతులు లేక వాటర్ ప్లాంట్లను కొంతమంది ఏర్పాటు చేసుకుని,వాటర్ టెస్టులు కూడా చేయించని నీటిని దర్జాగా అమ్ముకుంటున్నారు. ప్రమాణాలకు తిలోదకాలిచ్చి,నీటి రుచి కోసం విచ్చలవిడిగా కెమికల్స్ కలుపుతూ,జనాలకేమైనా మాకేందనే ధీమాతో సహాజవనరైన నీటిని ఆర్థిక వనరుగా మార్చుకుని మూడు పూవులు ఆరుకాయలుగా,తమ వ్యాపారాన్ని విస్తృతపర్చుకుంటున్నారు. అధికారుల కనీస పర్యవేక్షణ లేక మండలంలోని కొన్నిచోట్ల ఓపెన్ వ్యవసాయ బావుల నీటినే ప్యూరిపై చేసి,మినరల్ వాటర్ గా పల్లెల్లో అమ్ముకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు. ఈ వర్షాకాల సీజన్లో బావుల్లో కలిసిన వరద మురికి కలుషిత నీటిని మామూలు



మిషనరీల సాయంతో అమ్మయ్యపు శుద్ధి చేసిన నీటిని తాగి ప్రజలు వైరల్ ఫీవర్లు,డయేరియా,టైఫాయిడ్ వంటి రోగాలబారినపడుతున్నారు. సంబంధిత మండల,డివిజన్,జిల్లా అధికారుల తనిఖీలు లేక,అనుమతులున్నాయా?లేవా?అని అడిగే నాథులు లేక కల్తీ మినరల్ నీటి మహమ్మారికి ప్రజల ఆయుష్షు క్షీణించి,రకరకాల వంటి నొప్పులకు,వాపులకు,జ్వరాలకు లోనవుతున్నారు. ఇకనైనా అధికార యంత్రాంగం మేల్కొని,అనుమతులు లేని వ్యాపార జలశుద్ధి కేంద్రాలను మూయించి,మినరల్ వాటర్ ప్లాంట్లపై పర్యవేక్షణ పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## బంధనకల్ పాఠశాలలో మున్షీ ప్రేమ్ చంద్ 144వ జయంతి ఉత్సవం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -31(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం బంధనకల్ పరిషత్ ఉన్నత పాఠశాలలోప్రఖ్యత హిందీ రచయిత మున్షీ ప్రేమ్ చంద్ 144వ జయంతి ఉత్సవం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రేమ్ చంద్ చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించారు. అనంతరం హిందీ ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రేమ్ చంద్ బాల్యం లో కడు పేదరికాన్ని,అనుభవించిన తన రచనల్లో వెనుకడుగు వేయలేదని అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రేమ్ చంద్ రచనలను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ప్రేమ్ చంద్ జీవిత విశేషాలు వివరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లో గోలివాడ ప్రసన్న కుమార్ చేరిక

**జ్యోతి నగర్ జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గ బీఎస్పీ పార్టీ మాజీ ఇంచార్జ్, కాంగ్రెస్ సేవాదళ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, హైదరాబాద్ లోని ఎన్సీపీ పార్టీ కార్యాలయంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు.. ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ సమక్షంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ జాదవ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్రకు ఎన్సీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ " గోలివాడ ప్రసన్న కుమార్ లాంటి నాయకుడు ఎన్సీపీ పార్టీ లో చేరడం పార్టీకి స్థానికంగా బలం చేకూరుతుందని, ప్రజా సేవ చేయాలని ఆలోచన కల్గిన యువ నాయకులకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం పలుకుతుందని, పార్టీలో చేరే నాయకులకు సముచిత గౌరవం లభిస్తుందని, ఎన్సీపీ పార్టీ ని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసి, రాష్ట్రంలోని ఇతర పార్టీలకు ప్రత్యామ్నాయ శక్తిగా తయారు చేస్తామని " అన్నారు.




# శిశువుకు తల్లి పాలే శ్రీ రామ రక్ష

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -31 అక్షరం న్యూస్**

శిశువుకు తల్లి పాలే శ్రీరామ రక్ష అని, తల్లి పాల ప్రాముఖ్యత పై వారోత్సవాల కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో తల్లిపాల వారోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆగస్టు 1 నుంచి ఆగస్టు 07 వరకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు చేపట్టే కార్యక్రమాలను జిల్లా సంక్షేమ శాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీలి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం తల్లిపాల వారోత్సవాలలోని ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా మన జిల్లాలో నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో వైద్యశాఖ అధికారులు, ఐసిడిఎస్ సంయుక్తంగా సమావేశం నిర్వహించి తల్లి పాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 1న ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని, అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరయ్యే విధంగా ముందస్తు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆగస్టు 2న జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లలో పర్యటించి పుట్టిన బిడ్డలకు గంట లోపు అందించే ముర్రె పాల విశిష్టత వివరించాలని, ముర్రె పాలకు బిడ్డ ఎదుగుదలకు రోగ నిరోధక శక్తి పెంచేందుకు దోహదపడుతుందని, ఈ అంశాన్ని విస్తృతంగా గర్భిణీ స్త్రీలకు తెలియజేయాలని అన్నారు. ఆగస్టు 3 న అంగన్ వాడి కేంద్రాలలో అన్న సత్రాలను ఏర్పాటు చేసి పిల్లలు, గర్భిణీ స్త్రీలు



అందించాల్సిన పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని, ఆగస్టు 5, 6 తేదిలలో గర్భిణీ స్త్రీలు, బాలింతల ఇండ్లకు వెళ్లి తల్లి పాల ప్రాముఖ్యత వివరించాలని, ఆగస్టు 7న శివశక్తి మహిళా సంఘాలకు తల్లి పాల ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల పై సమావేశం నిర్వహించాలని అన్నారు. తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు పాల్గోనాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ ఆసుపత్రికి రాష్ట్రప్రభుత్వం వెంటనే భూమి ని కేటాయించాలి

**బీజేపీ ఆధ్వర్యంలో కందుల సంధ్యారాణి ఉద్యమం**

**జ్యోతి నగర్ ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని రామగుండం ఎమ్మార్వో కార్యాలయం ముందు బీజేపీ అసెంబ్లీ ఇంఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో బుధవారం అయిదు వందల మందితో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, రాస్తారోకో నిర్వహించారు. గంటపాటు ట్రాఫిక్ స్తంభించింది. అనంతరం పోలీస్ బలగాలు బలప్రయోగం చేసి కార్యకర్తల్ని అడ్డుకుని అరెస్ట్ లు చేసే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా సంఘటన స్థలంలో కందుల సంధ్యారాణి మీడియా తో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2018లో 100 కోట్లు ఈఎస్ఐ ఆసుపత్రికి కేటాయించింది. గత ప్రభుత్వం మరియు ప్రస్తుత ప్రభుత్వం అలసత్వం వల్ల కేటాయించిన ఆసుపత్రికి భూమి కేటాయించకపోవడం వలన ఎన్నో కార్మికుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్ ఎఫ్ సిఎల్, కేశోరాం సిమెంట్ లాంటి ప్రముఖ సంస్థల్లో పని చేస్తున్న వేలాది మంది కార్యకర్తలు వాళ్ల కుటుంబాలు ప్రతి నెల నెలా ఈఎస్ఐ ఇన్సూరెన్స్ జీతం నుండి కడుతున్నారు కానీ కార్మికులకు, కార్మిక కుటుంబ సభ్యులకు ప్రమాదాలు జరిగినప్పుడు, అనారోగ్యం పాలైనప్పుడు హైదరాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రి కి వెళ్ళడం తప్పా వేరే గత్యంతరం లేకుండా పోయింది. అత్యవసర పరిస్థితుల్లో మార్గమధ్యంలో ఎన్నో ప్రాణాలు పోతున్నాయి. ఈ ప్రభుత్వ అలసత్వం అమానుషం కార్మికుల ప్రాణాలపై చెలగాటం. స్థానిక ఎమ్మెల్యే కు రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం కార్మికులు అంటే మానవీయ కోణం లేదు. ఎన్నికల అప్పుడు ప్రతి గల్లీలో ప్రతి సమావేశం, సభలలో గెలిచిన వచ్చిన వెంటనే ఈఎస్ఐ కి భూమి ని కేటాయిస్తాను అని చెప్పి ఇప్పుడు నిమ్మకు నీరెత్తినట్టు అలసత్వం చేస్తున్నారు. ఇంకా ఆలస్యం చేసి వేరే ప్రాంతానికి తరలించే ప్రయత్నాలు జరగక ముందే స్థానిక ఎమ్మెల్యే నిద్ర మత్తు వీడాలి. ఈ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే బీజేపీ స్థానిక



ఎమ్మెల్యే రామగుండానికి పనికి రాని తీరును ఎండగడుతూ ఉద్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి చురుకలు అంటే దాకా తీసుకొని వెళ్తాము అని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేరుగు హన్మంతు గౌడ్ ,గాండ్ల ధర్మపురి ,కోడూరి రమేష్
గుండబోయిన భూమయ్య,బాణాల స్వామి, మామిడాల శ్రీనివాస్,జక్కుల నరహరి ,కొండపర్థి సంజీవ్ ,పిడుగు కృష్ణ, తోట కుమార స్వామి ,పెండం సత్యనారాయణ, తడగొండ నర్సయ్య ,దాసరి ఓదెలు, దాసరి ఉషాల్,ఆశిస్ అగర్వాల్,త్రిదండపాని శ్రీనివాస్,
సుమంత్ పటేల్, మదరబోయిన రాకేశ్, , గంధం శంకర్,మారేపల్లి శ్రీను,రాజ్ కుమార్,పైడిపల్లి విజయ్, విశ్వాస్,శ్యాం పటేల్ ,పంగ రవి ,రంజిత్, మెరుగు శ్రీను, కొమ్మ స్వామి, దాసరి ఓదెలు, జక్కుల ప్రవీణ్ , లగిశెట్టి తిరుపతి, మాడ ప్రభాకర్ రెడ్డి, గంధం అజయ్ ,కందుల సత్తయ్య,అలకుంట మహేష్ , రమేష్, జక్కుల పద్మ ,అపర్ణ,సంపూర్ణ, స్వరూప, రజిత మరియు పెద్దమరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు, బాధితులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు





# డబల్ బెడ్ రూంల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు స్వాధీనం చేయాలి

**–డబల్ బెడ్ రూమ్ లు పూర్తి చేసి స్వాధీనం చేయకపోతే ఆందోళనలు తప్పవు**
**–బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

చొప్పదండి /కరీంనగర్,జూలై 31 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలంలో చొప్పదండి, ఆర్నకొండలలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలని,ఆర్నకొండలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ తో కలిసి ఆర్నకొండ లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.పాలకుల నిస్క్రియా పరత్వం వలన చొప్పదండి ఆర్నకొండలలో డబల్ బెడ్ రూమ్ లు నిర్మాణం పూర్తి కాక, వినియోగంలోకి రాక వెచ్చించిన 14 కోట్ల రూపాయల ప్రజా ధనం బూడిదలో పోసిన పన్నీరుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చొప్పదండిలో 169 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయిందని గత ఎనిమిది నెలలుగా డబల్ బెడ్ రూమ్ ల పురోగతి గురించి రివ్యూ చేయడానికి జిల్లా మంత్రి కి రికాం దొరకడం లేదని కలెక్టర్ కి సమీక్ష చేయడానికి సమయం ఉండక పోవటం శోచనీయమని అన్నారు.ఒకవైపు వరసగా కురుస్తున్న వర్షాలతో ఇల్లు లేని లబ్ధిదారులు తాటిపత్రిల కింద కూలిన ఇండ్లలో గుడిసెలలో నానా అగచాట్లు పడుతూ ఉంటే మరోవైపు సగం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మేకల పాకలుగా, పశువుల కొట్టాలుగా మారడం చూసిన చొప్పదండి ప్రజల గుండెలు తరుక్కుపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్నకొండలో నిర్మాణం పూర్తయి లబ్ధిదారులకు నంబర్లు కూడా కేటాయించబడ్డ డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కేవలం కరెంట్ కనెక్షన్ నల్లా కనెక్షన్ ఇప్పించకపోవడం వలన లబ్ధిదారులు అందులో నివాసం ఉండలేకపోతున్నారని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తక్షణము స్పందించి ఆర్నకొండలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా చొప్పదండిలో



నిలిచిపోయిన డబల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుపేద డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పక్షానభారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయిలో ఉద్యమాలకు శ్రీకారం చుడుతుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్,బీజేపీ జిల్లా కార్యదర్శి చెపురి సత్యనారాయణ,మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య, ప్రధాన కార్యదర్శులు గొల్ల గట్టయ్య,చిల్ల శ్రావణ్ , భూపాల పట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్, పాకాల మహేష్, దండే వెంకటేష్ , ఎరుకల తిరుపతి గౌడ్, అమరగాని రాజు, దామెర మధుసూదన్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, మ్యాకల రాములు, జక్కుల అంజయ్య,మొగిలి మహేష్, శంకర్, గొల్లపల్లి మునీన్దర్, లబ్ధి దారులు మల్యాల కొండయ్య, జక్కుల పాపయ్య, శ్రీనివాస్ వెంకటవ్వ, రాజవ్వ, కాదాసి శోభ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ముగ్గురు ఎస్ఐలకు ఘనంగా వీడ్కోలు

**కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలి**
**అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**



**జ్యోతి నగర్ జులై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ముగ్గురు ఎస్ఐలను బుధవారం రామగుండం పోలీస్ కమీషనర్ గారి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు పోలీసు అధికారులను వారి కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈరోజు పదవీ విరమణ పొందిన లిఎం. రాజేంద్ర ప్రసాద్ సబ్ ఇన్స్పెక్టర్.లి 1981 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి 43 సంవత్సరముల 14 రోజులు విధులను నిర్వర్తించడం జరిగింది. లిదత్తు ప్రసాద్ శర్మ సబ్ ఇన్స్పెక్టర్లి ,1982 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 41 సంవత్సరముల 11 నెలల, 8 రోజులు విధులను నిర్వర్తించడం జరిగింది. లిఅబ్దుల్ సత్తార్ ఎస్ ఐ, 1983 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 41 సంవత్సరముల 29 రోజులు విధులను నిర్వర్తించడం జరిగింది.
ఈ సందర్భంగా సిపి శ్రీనివాస్ మాట్లాడుతూ......లి గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది.
ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, టాస్క్ ఫోర్ సి ఏ సి పి మల్లారెడ్డి, సి సి ఎస్ ఏ సి పి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, మధు, వామన మూర్తి, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంభానికి స్నేహితుల చేయూత.



**పెద్దపల్లి రూరల్ జూలై 31 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన దాసరి శివాజీ ఏడాది క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందగా మృతిని కుటుంభానికి చిన్ననాటి స్నేహితులు బాసటగా నిలిచి చేయూతనిచ్చారు. శివాజీ 10వ తరగతి చదువుకున్న నాటి తోటి విధ్యార్థులు అప్పన్నపేటకు చెందిన వారు రూ. 20వేలు, బ్రాహ్మణపల్లి వాసులు రూ. 25 వేలు జమ చేశారు. రూ. 45వేలు శివాజీ కూతురు పేరిట ఫిక్స్ డిపాజిట్ చేసి బుధవారం కుటుంబ సభ్యులకు అందించారు. చేయూత అందించిన వారిలో అప్పన్నపేట, బ్రాహ్మణపల్లి మిత్రులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిని పలువురు అభినందించారు. వారిని ఆదర్శంగా తీసుకుని ఆపదలో ఉన్న వారికి తోటివారు సహాయ పడాలని సూచించారు.

## బిల్లుల నెపంతో సెంట్రల్ లైటింగ్ పనులు తాత్సారంలి

**– బీ.ఆర్.ఎస్ పార్టీ బీసీ సెల్ పట్టుణ అధ్యక్షుడు మావురపు మహేష్.**



**చొప్పదండి/ కరీంనగర్, జులై 31( అక్షరం న్యూస్ )**
చొప్పదండి పట్టణంలో గత ఏడాది మొదలైన సెంట్రల్ లైటింగ్ పనులు డిసెంబర్ నెల వరకూ చురుగ్గా కొనసాగినా గడిచిన ఏడు నెలల నుండి బిల్లులు రావడం లేదనే సాకుతో పనులు చేయడం లేదు అని బీ.ఆర్.ఎస్ పార్టీ బీసీ సెల్ చొప్పదండి పట్టణ అధ్యక్షుడు మావురపు మహేష్ అన్నారు.33 కోట్ల టీయుఎఫ్ఐడీసీ నిధులతో ప్రారంభించిన పనులు ఇప్పుడు పట్టించుకునే వారే లేక పనులు చేయడం లేదు అని, వర్షాకాలం లో బురదమయంగా మారి వర్షపు నీరు రోడ్ల పై ప్రవహించి రోడ్డు ఇరుగ్గా మారడం,మిగతా సమయం లో దుమ్మూ ధూళి తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కూడా పాలకులకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు అని మహేష్ విమర్శించారు.తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా,కనీసం డివైడర్లకు రేడియం లాంటి ప్రమాద సూచికలు గానీ,బారికేడ్లను గానీ ఏర్పాటు చేయడం లేదు అని,అభివృద్ధి మాట దేవుడెరుగు గానీ కొత్త తలనొప్పి గా సెంట్రల్ లైటింగ్ పనులు మారాయి అని ఆయన అన్నారు.ఈ 8 నెలలుగా బిల్లులు రావడం లేదనే ఒక్క నెపంతో ఎక్కడ పనులు అక్కడే నిర్లక్ష్యంగా వదిలేశారు అని అన్నారు.

## మొదటి, రెండవ విడతల్లో రుణమాఫీ అయిన రైతులు కొత్త పంట రుణం తీసుకోగలరు

**–చొప్పదండి పీఏసీఎస్. చైర్మన్ వెల్మ మల్లారెడ్డి**



**చొప్పదండి /కరీంనగర్, జులై 31 (అక్షరం న్యూస్ )**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి కి చెందిన రైతుల కు నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత రుణమాఫీ పథకంలో భాగంగా డబ్బులు విడుదల చేసిన దానిలో చొప్పదండి పీఏసీఎస్ లో 188 మంది రైతులకు రుణ మాఫీ డబ్బులు 1,81,53,621 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెల్మ మల్లారెడ్డి తెలిపారు. మొదటి విడత రుణమాఫీ లో 450 మందికి 2,30,64,222 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందిని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కట్ ఆఫ్ తేదీ లోగా రైతులు 1161 మందికి గాను రెండు విడతల్లో 633 మందికి మాఫీ కావడం జరిగినది తెలిపారు.

## స్వచ్ఛంద సంస్థకు మధ్యాహ్నం భోజనాన్ని అప్పజెప్పడం విరమించుకోవాలి



**పెద్దపల్లి టౌన్ జూలై 31 అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు ప్రభుత్వం నిర్బంధించి పోలీసుల చేత అరెస్టు చేయించినప్పటికీ జిల్లాల నుండి సత్యనారాయణ రెడ్డి భావనకు చేరుకున్న మధ్యాహ్న భోజన కార్మికులు పెద్దపల్లి జిల్లాలో ఇంటి వద్ద ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులను సైతం పోలీసులు అరెస్టు చేయడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అన్నారు నెలలకు నెలలు బిల్లులు జీతాలు చెల్లించకున్నా పిల్లలకు విద్యార్థులకు అన్నం అందించే కార్మికులు సకాలంలో బిల్లులు చెల్లించి జీతాలు పెంచమని ప్రభుత్వాన్ని అడిగితే ధర్నాకు రాకుండా ఇంటి వద్ద ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులను కూడా అరెస్టు చేయడం అన్యాయం అన్నారు సత్యనారాయణ రెడ్డి భవన్లో ధర్నాకు ముందు కార్మికుల సమస్యపై నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు కార్మికులకు సీఎం ప్రకటించిన హరే రామ హరే కృష్ణక స్వచ్ఛంద సంస్థకు మధ్యాహ్న భోజనాన్ని అప్పజెప్పడం విరమించుకొని కార్మికులకు పదివేల రూపాయలు జీతం ఇచ్చి నిత్యవసర వస్తువులు మొత్తం సప్లై చేయకుంటే కార్మికులు అనేక ఆందోళనలు చేయవలసి వస్తుందని దసరా పండగ వరకు ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోకపోతే మరో సమ్మె కూడా రాష్ట్రవ్యాప్త మధ్యాహ్న భోజన కార్మికులు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## బాలుడి మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**అంబేద్కర్ సంఘం మండల నాయకుల డిమాండ్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 31(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర క్రాస్ రోడ్డు వద్ద ఈ నెల 28న జరిగిన రోడ్డు ప్రమాదంలో చిగురుమామిడి మండలం ఇందుర్తికి చెందిన హిమాన్షు (9) తీవ్రగాయాలై చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. కాగా బుధవారం మండలంలోని ములుకనూరు అంబేద్కర్ కూడలీలో ప్రమాదానికి కారణమైన పాలవ్యాన్ డ్రైవర్, వాహన కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుకనూరు డెయిరీ పాలు సరఫరా చేస్తున్న వ్యాన్ డ్రైవర్ మద్యం తాగి నిర్లక్ష్యంగా వాహనం నడపడంతోనే బాలుడు మృతి చెందాడని ఆరోపించారు. పాలు సరఫరా చేసే వాహన కాంట్రాక్టర్ మైనర్లు, అర్హత లేని డ్రైవర్లకు వాహనాలు అప్పగించడంతోనే తరుచు ప్రమాణాలు జరుగుతున్నాయన్నారు. డెయిరీ యాజమాన్యం స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వాహనాల కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. బాలుని మృతి కి కారణమైన డ్రైవర్ తో పాటు కనీసం డ్రైవింగ్ లైసెన్స్ లేని వారితో వాహనం నడిపిస్తున్న సదరు కాంట్రాక్టర్ పై తీవ్ర నేరంగా పోలీసులు కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేసారు. మృతిచెందిన బాలుని కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెప్యాల ప్రభాకర్, బొల్లంపల్లి రాజు, గజ్జెల రమేష్, డా. ఎదులపురం తిరుపతి, మాడుగుల మోహన్, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ టీం ఆధ్వర్యంలో అక్రమ్ కు ఘనంగా సన్మానం..



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 31 (అక్షరం న్యూస్):**
వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ ఎన్నికలలో అధ్యక్షుడిగా గెలుపొందిన మహబూబ్ అలీ (అక్రమ్) ఎస్ టీం సభ్యులు శాలువాతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ టీం సభ్యులు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మొహమ్మద్ అక్రం ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీం సభ్యులు మొహమ్మద్ షబాజ్, మహమ్మద్ సోహెబ్, మొహమ్మద్ నయిం, సుకుమార్, మొహమ్మద్ అర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చర్యలు చేపట్టాలి...

**ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించాలి**
**డాక్టర్ బి. కళావతి బాయి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి**

**మహబూబాబాద్ /గార్ల /జులై 31/అక్షరం న్యూస్...**
మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖధికారి డాక్టర్ బి కళావతి బాయి గార్ల మండల పరిధిలోని స్థానిక ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించిన అనంతరం మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలను 12 వారాల్లో నమోదు చేయాలని, ప్రసవాలన్నీ ప్రభుత్వ ఆసుపత్రిలో జరగాలని సూచించారు.రికార్డ్స్ అన్నీ పరిశీలించి, రికార్డ్స్ అన్ని అప్డేట్ చేసుకోవాలని ఆదేశించారు. కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా, వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా , దోమతెరలు వాడాలని సూచించారు.సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోపాల్ పూర్ అంగన్వాడి సెంటర్ ను రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమము, ఆర్ బి ఎస్ కే బృందం గోపాల్ పురం హైస్కూల్ లో విద్యార్థిని పవిత్ర, వయస్సు 14 సంవత్సరాలు తండ్రి పాపయ్య, కాంజినెంటల్ హార్ట్ డిసీస్ కేసును గుర్తించడం జరిగింది. పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పర్సనల్ హైజిన్ గురించి అవగాహన కల్పించాలని, చేతులు శుభ్రపరుచుకునే విధంగా అవగాహన కల్పించాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, ఆర్ బి ఎస్ కే బృందం వైద్యాధికారులు డాక్టర్ సాయి లక్ష్మి, ఫార్మసిస్ట్ మరియు ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడి టీచర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళకు రక్తదానం చేసిన మెగా అభిమాని



**పెద్దపల్లి టౌన్ జూలై 31 అక్షరం న్యూస్**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం గట్టు బూత్కూర్ గ్రామానికి చెందిన పుష్పలత రక్త రక్తహీనతతో అనారోగ్యానికి గురికాగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రాజ రాజేశ్వరి అసుపత్రిలో చికిత్స పొందుతుంది రోగి బందువులు పెద్దపల్లి పట్టణం హనుమాన్ నగర్ కు చెందిన జిల్లా పవన్ కళ్యాణ్ యువత నాయకుడు మేరుగు నరేష్ ను వాట్సాప్ ద్వారా సంప్రదించగా వెంటనే స్పందించి బుధవారం కరీంనగర్ రక్త నిధి కేంద్రానికి వెళ్లి బి-పాజిటివ్ రక్తం 13వ సారి దానం చేసిన నరేష్ సేవా ఉదారతను చాటుకున్నాడు.ఈ సందర్భంగా మేరుగు నరేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి పలుమార్లు రక్తదానం చేశానని మునుముందు కూడా రక్త దానం చేస్తానని తెలిపారు యువకులు అందరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆపదలో ఉన్న వారిని రక్తమిచ్చి ప్రాణాలను కాపాడాలని నరేష్ యువతకు విజ్ఞప్తి చేశారు ఆపదలో రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చి రక్తదాన చేసిన మెరుగు నరేష్ ను చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల విద్యాసాగర్ రావు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు వెన్నం రవీందర్ జిల్లా రక్తనేత్ర దాన కన్వీనర్ సముద్రాల రాజ్ కుమార్ గౌడ్ లు అభినందించారు

## ఖమ్మం జిల్లా ఐఎన్టీయూసీ నూతన కార్యవర్గం ఎన్నిక..

తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ లో జరిగిన మీటింగ్లో ఖమ్మం జిల్లా ఆల్ కార్స్ డ్రైవర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు తుంబూరు దయాకర్ రెడ్డి నేతృత్వంలో ఐఎన్టియుసి తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్కం వర్కర్స్ యూనియన్ లో చేరికలు నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ , వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బి. రామకృష్ణారెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ కే. ఉపేందర్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ సెక్టార్ అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్%ఱ% వర్కర్స్ యూనియన్ లో ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా విజయవర్మ, జిల్లా జనరల్ సెక్రెటరీగా జీవన్ సాగర్, కార్యవర్గ సభ్యులు పి.పాపారావు, డి. శ్రీనివాస్, ఎం. సాయి కృష్ణ, మధు, రసూల్, సత్తిబాబు,దస్తగిరి తుంబురు దయాకర్ రెడ్డి సమక్షంలో చేరారు.ఈ యొక్క కార్యక్రమానికి న్యాయ సలహాదారులునిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు, నగర కమిటీ అధ్యక్షుడు నరేష్ నాయుడు, ఖమ్మం జిల్లా ఆల్ కార్స్ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. నూతన కమిటీకి దయాకర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



## నేషనల్ హైవే ప్రాజెక్టు పనులకు భూ సేకరణ నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేయాలి...



అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

ఖమ్మం /తల్లాడ జూలై 31 (అక్షరంన్యూస్)

నేషనల్ హైవే ప్రాజెక్టు పనులకు భూ సేకరణ నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, నేషనల్ హైవే ధాంసలాపురం ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ కోసం భూసేకరణ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లో భూమి కోల్పోతున్న వారికి సరైన నష్ట పరిహారం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. నేషనల్ హైవే, రోడ్లు భవనాల ఇంజనీరింగ్ అధికారులు పెగ్ మార్క్ చేసి, కావాల్సిన భూసేకరణ కు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, నేషనల్ హైవే అధికారులు తదితరులు ఉన్నారు.

## పడమటి శ్రీధర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 31/ అక్షరం న్యూస్ : సోషల్ వర్కర్ పడమటి శ్రీధర్ రెడ్డి జన్మదినంను పురస్కరించుకొని పలువురు అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామ్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, దయానంద రెడ్డి, జీవన్ దాస్, సురేష్, నాగిన్, సుభాష్, సదాల వెంకట్, రెడ్డి, పిట్టల మధుసూదన్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండ లో రైతు రుణమాఫీ సంబరాలు...





మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు ఇంటి నుండి ప్రధాన కూడలి వద్దకు రైతులు, కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీ...

ముఖ్య అతిథిగా పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మల్లు నందిని విక్రమార్క ...

ఖమ్మం/తల్లాడ జూలై 31 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సతీమణి,అమ్మా ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా ముదిగొండ మండలం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ముదిగొండ ప్రధాన కూడలి

వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ముందుగా మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు నివాసం వద్ద భారీగా చేరుకున్న కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు నందిని విక్రమార్క కి ఘన స్వాగతం పలికారు. అనంతరం బుల్లెట్ బాబు నివాసం వద్ద నుండి ముదిగొండ ప్రధాన కూడలి వద్దకు డప్పులు, నాట్యాలతో పాటల హోరుతో భారీ ర్యాలీ గా వెళ్లారు. అనంతరం ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు, కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు పండుగ అని,ఇది రైతు రుణ మాఫీ కేవలం ట్రైలర్ మాత్రమే అని అభివృద్ధి,సంక్షేమం ఉరుకులు పెడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యకులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఐనాల నరసింహ రావు, మట్టా రవీందర్ రెడ్డి, ఉసికేల రమేష్,బ్లాక్ అధ్యక్షుడు కందిమళ్ల వీరబాబు,మల్లెల అజయ్, మహ్మద్ అజ్గర్,పల్లిపాటి కృష్ణ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దిబ్బల సౌజన్య, గూడిపూడి బుచ్చి రామయ్యా, వల్లూరి బద్రారెడ్డి,చెరుకుపల్లి రాంబాబు,చిమ్మసర్తి ఎల్లయ్య, బిక్షాల భిక్షం, భూక్యా ధర్మా,మాజీ ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి, పద్మా, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తడి చెత్తను ఎరువుగా మార్చాలి : కమిషనర్ బీ.శరత్‌చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 31/ అక్షరం న్యూస్ : వంద శాతం చెత్త సేకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు కమీషనర్ బి.శరత్ చంద్ర అన్నారు. బుధవారం 5, 16 వ డివిజన్ లలోని సౌభాగ్య నగర్ కాలనీ, కపిలా నగర్ కాలనీ, సాయి హర్ష కాలనీలలో తడి పొడి చెత్త సేకరణను పరిశీలించారు. సేకరించిన తడి చెత్తను ఎరువుగా మార్చాలని సిబ్బందిని ఆదేశించారు. వన మహోత్సవంనకు సంబంధించి మొక్కలు నాటుటకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జి. యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, మునిసిపల్ ఎస్ఐ నరేష్, శానిటరీ జవాన్లు వెంకటేష్, కృష్ణ, డ్రైవర్లు పాల్గొన్నారు.

## వైద్య, ఆరోగ్యం, ప్రాథమిక విద్య అందేలా ది సిటిజన్స్ కౌన్సిల్ కృషి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 31/ అక్షరం న్యూస్ : సమాజ సేవలో తమ వంతుగా ది సిటిజన్స్ కౌన్సిల్ సంస్థ ప్రధాన ఆశయాల్లో ఒకటైన వైద్య ఆరోగ్యం, ప్రాథమిక విద్య సదుపాయాలు అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చేందుకు పని చేస్తున్నామని ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా అందరికీ అందుబాటులో ఉండే విధంగా వైద్య ఆరోగ్య సదుపాయాల గురించి ప్రస్తావిస్తూ, గడిచిన 76 సంవత్సరాలలో దేశంలో వైద్య ఆరోగ్య సదుపాయాలు అందరికీ అందుబాటులో లేని విషయం తెలియ పరుస్తూ ఇటువంటి పరిస్థితులలో ప్రజానీకం తమ ఆరోగ్య సంరక్షణ కోసం స్వంత ఖర్చులతో పాలసీ చేసుకునే సందర్భంలో ఆ పాలసీకి 18 శాతం జిఎస్టి కట్టవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడికి మనిషి ఆరోగ్యంగా ఉంటేనే దేశ జాతీయ ఉత్పత్తికి తోడ్పడగలరని కావున అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఆరోగ్యం వైద్య సదుపాయాలు అందించలేని ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం ప్రజా సౌకర్యార్థం జిఎస్టిని పూర్తిగా ఉప సంహరించుకుంటే కొన్ని లక్షల మంది దిగువ మధ్య తరగతి ఆదాయం గల కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. బడ్జెట్ పై కేంద్ర ప్రభుత్వ రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందిస్తూ: జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని ఉపసంహరించుకోవాలన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరడం ఎంతో ఆహ్వానించదగ్గ విషయమని ఆరోగ్య భీమా పాలసీలపై జిఎస్టి ఉపసంహరణ కేంద్ర బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపే జరిగితే హర్షించదగ్గ విషయం అని ది సిటిజన్స్ కౌన్సిల్ సంస్థ సభ్యులు తెలియజేశారు.

## 12 రోజుల్లోనే 12 వేల కోట్లు రుణమాఫీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 31/ అక్షరం న్యూస్ : ఈ ఏడాది ఆగస్టులోనే తెలంగాణలో రైతులందరిని రుణ విముక్తులను సీఎం రేవంత్‌రెడ్డి చేశారని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈ జులై, ఆగస్ట్ నెలలు దేశ చరిత్రలోనే లిఖించదగ్గ నెలలని ఆయన అభివర్ణించారు. కేవలం 12 రోజుల్లోనే రూ.12 వేల కోట్ల రుణం మాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వం చిత్తశుద్ధికి అద్దం పట్టిందని అన్నారు. రైతుల సంక్షేమ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవరు శంకించలేరని, తమ ప్రభుత్వ ప్రణాళికలను ఎవరూ ప్రశ్నించలేరంటూ సవాలు విసిరారు. ఏకకాలంలో రూ.31 వేల కోట్లు కేటాయించి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే కొత్త రికార్డు సృష్టించిందని అన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని అన్నారు. సాధారణంగా ఎన్నికలు వచ్చినప్పుడే కొన్ని పార్టీల నేతలకు రైతులు గుర్తుకు వస్తారని అన్నారు. కానీ ఇప్పుడేం ఎన్నికల్లేవని, ఓట్లు లేవని.. రాజకీయ ప్రయోజనాలు కాదు.. తమకు రైతుల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందని కొందరు తమను అవహేళన చేశారని అన్నారు. శాపనార్థాలు పెట్టారని గుర్తు చేశారు. కానీ తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆగస్ట్ నెలలోగా రుణమాఫీకి ప్రణాళిక ప్రకారం నిధులను సమీకరించిందని చెప్పారు. ముఖ్యమంత్రి పాలనలో నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి శాసన సభలో చేసిన వ్యాఖ్యలను ఖండించిన కార్పొరేటర్ అర్చన జయప్రకాష్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 31/ అక్షరం న్యూస్ : ఒక అమ్మగా, అనుభవజ్ఞురాలైన సినీయర్ మాజీ హోం శాఖ మంత్రిగా, ఈ రాష్ట్రంలో గడిచిన 7 నెలల్లో మహిళలపై జరుగుతున్న దాడులపై అర్ధరాత్రి అసెంబ్లీలో ఆవేదన వ్యక్తం చేసిన మహేశ్వరం నియోజకవర్గము ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ ఖండించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. స్వయంగా ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి హోం శాఖ మంత్రిగా ఉన్నప్పటికి దారుణమైన సంఘటనలు జరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమంటూ కళ్ళకు కట్టినట్లు గా వివరించారు. పైన పేర్కొన్న విషయాలపై సమాధానం చెప్పే దమ్ము ధైర్యం లేక వ్యక్తిగత ఆరోపణలు చేశారని అన్నారు. ముఖ్యంగా అసెంబ్లీలో కేటీఆర్ బడ్జెట్ పై నిజాలు మాట్లాతుంటే దాన్ని నుంచి డైవర్ట్ చేయటానికే మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతమైన, అవమానకర వ్యాఖ్యలు చేశారన్నారు. అదేవిధంగా వెనుక కూర్చొన్న మహిళలు అంటూ మహిళలోకాన్ని అవమానించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలన్నారు. వారు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఫోర్జరీ కేసులో జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు అరెస్టు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 31/ అక్షరం న్యూస్ : నకిలీ పత్రాలను సృష్టించి అక్రమాలకు పాల్పడుతున్న జీహెచ్ఎంసీ ఉద్యోగులను రాజేంద్రనగర్ పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్ మండలం ఉప్పర్‌పల్లి గ్రామంలో సర్వే నెంబర్ 43,44,46లలో ప్రభుత్వ స్థలం ఉంది. డైరీఫామ్ నుంచి పివిఎన్ఆర్ పిల్లర్ నెంబర్ 213 నుంచి కిస్మత్‌పూర్ గ్రాఈమం వరకు సర్వే నెంబర్ల మీదుగా వెళ్లే రోడ్డు విస్తరణ చేపట్టాలని జీహెచ్ఎంసీ అధికారులు ప్రతిపాదించారన్నారు. ఉప్పర్‌పల్లి గ్రామానికి చెందిన 43,44,46 స్థలంలో ముక్రం, అష్ఫాక్, ముక్తాదిర్‌లు నకిలీ పత్రాలను సమర్పించారు. వీరికి అనుకూలంగా జీహెచ్ఎంసీ సర్కిల్%-%11లో టిపిఎస్‌గా పని చేస్తున్న మహ్మద్ ఖబీరుల్లాఖాన్, సిటీ ప్లానర్ డివై ఎన్.కృష్ణమోహన్, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో డివై ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎల్.ఏగా విధులు నిర్వహిస్తున్న కె.శ్రీనివాస్‌రెడ్డి, సర్వేయర్ ఎ.దీపక్‌లు సహకరించారు. జీహెచ్ఎంసీ అధికారులు ఫైల్‌ను వారికి అనుగుణంగా ప్రాసెస్ చేయడానికి నిర్వహించారు. వారికి డిటిఆర్‌ను జారీ చేసి అనంతరం ఒక బిల్డర్‌కు 5.78 కోట్లు, విక్రయ, ప్రక్రియలను తమలో తాము పంచుకున్నారు. ఈ మేరకు పూర్తి విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## చేనేతన్నలను రెచ్చగొట్టుడు మానేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలి



-విలేకరుల సమావేశంలో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు గోని ఎల్లప్ప

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 31 (అక్షరం న్యూస్): చేనేతన్నలను రెచ్చగొట్టుడు మాని కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు గోనే ఎల్లప్ప అన్నారు. సిరిసిల్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి మాటలను ఖండిస్తూ.. సిరిసిల్ల పట్టణ ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో ఎల్లప్ప మాట్లాడుతూ గత ప్రభుత్వం నేతన్నలకు అన్నం పెట్టింరో సున్నం పెట్టింరో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలోచించుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు మీడియా ముఖంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్లనే చేనేతన్నలు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆరోపించారు. 2009లో ఆనాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అంత్యోదయ కార్డులు ఉచిత విద్యుత్ అందించిందని అన్నారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి అంత్యోదయ కార్డులు అందించారని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గం నుంచి పనిచేసిన కేటీఆర్ హయాంలోని అంత్యోదయ కార్డులు 13000 ఉంటే 3వెలకు పడిపోయాయని మండిపడ్డారు. సహకార రంగంలో ఉన్న స్పిన్నింగ్ మిల్లు మంత్రి అనుచరులే కొనుగోలు చేసి సిరిసిల్ల నేతన్నలకు సున్నం పెట్టింది బిఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయాంలోనే 21 కోట్ల విద్యుత్ బకాయిలు పెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. బతుకమ్మ చీరలకు 270 కోట్లు బకాయిలు పెట్టి పరిశ్రమను కుప్ప కూల్చారని ఆరోపించారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో ఎవరు ఎక్కువ లాభపడ్డారు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సబ్సిడీ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిస్తే మాఫీ చేసే విషయంలో హామీ ఇచ్చారని అన్నారు. తప్పు బిఆర్ఎస్ పార్టీ దగ్గర పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకే మహేందర్ రెడ్డి విమర్శించడం సరికాదని అన్నారు. అన్ని సమస్యలకు కారణమై నేతన్నలకు సున్నం పెట్టి బిఆర్ఎస్ పార్టీ నాయకుల విమర్శలు నేతన్నలు అర్థం చేసుకోవాలని కోరారు. చేనేతన్నలను ఉసిగొలుపుడు మానేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెలమల తిరుపతిరెడ్డి, కాముని నలిని కాంత్, కౌన్సిలర్ వేముల రవి, కుడిక్యాల రవి, పిస్మ మధు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షునిగా బంద రవీందర్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ), జూలై 31 : మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజేఎఫ్) జనగామ జిల్లా నూతన కమిటీనిజిల్లా కేంద్రం లోని బతుకమ్మకుంట వైఎస్ఎస్ఆర్ భవన్లో ఎన్నుకున్నారు. జిల్లా అధ్య క్షుడిగా బంధ రవీందర్(రఘునాథపల్లి), ప్రధాన కార్యదర్శి మాచర్ల ఆశి ష్(జనగామ), ఉపాధ్యక్షులుగా ఎడవెల్లి సోమన్న (పాలకుర్తి), కన్నారపు శివశంకర్(జనగామ), తిప్పారపు భాస్కర్ (లింగాల ఘనపూర్), భైరపాక మహేష్(స్టేషననపూర్), తాడిచెట్టు భాస్కర్ (బచ్చన్నపేట), పాలమ కుల జితేందర్ (లింగాల ఘనపూర్), కోశాధికారిగా భాషపాక ఎల్లేష్( దేవరుప్పుల ) ఎన్నికయ్యారు

## చేతనా మీ సేవా నిర్వహకులు భూక్యా రంజిత్ నాయక్ పుట్టిన రోజు సందర్భంగా యాచకులకు ఆహార పొట్లాల పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 31/ అక్షరం న్యూస్ : భద్రాచలంలోని చేతనా మీ సేవా నిర్వహకులు భూక్యా రంజిత్ నాయక్ పుట్టిన రోజును పురష్కరిం చుకొని ఆయన మిత్ర బృందం బుధవారం యాచకులకు ఆహార పొట్లాలను అందచేశారు. వీటిని గిరిజన, మహిళా సంఘ నాయకులు పూనెం కృష్ణ, సీతామహాలక్ష్మీ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మీ సేవా ద్వారా అందరికీ ప్రభుత్వ సేవలను అందించే రంజిత్ పరోపకారంలోను ముందుండటం అభినందనీయమని అన్నారు. అనాధలకు, విపత్కర స్థితిలో ఉన్న పలువురిని ఆయన ఆర్థిక సాయం అందచేసిన ఘటనలు ఉన్నాయని అన్నారు. ఇటువంటి మంచి వ్యక్తి మరెందరికో సాయం చేయాలని కోరుకుటుంనట్లు తెలిపారు. గురజాల వెంకటేశ్వర్లు, రంజిత్ నాయక్, ఆసన్ మిథేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వార్షికోత్సవం

- యాచకులకు, వృద్ధులకు అన్నదానం
- హాజరైన ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూలై 31/అక్షరం న్యూస్ : పట్టణంలోని చర్ల రోడ్డులో గల కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు మారుతున్న కాలానికి అనుగుణంగా సేవలందించి వారి ప్రశంసలు పొందాలని సూచించారు వ్యాపారంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని, వాటన్నిటిని దాటుకుంటూ 12వ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందన్నారు వ్యాపారంతో పాటు ప్రజా సమస్యలపై జర్నలిస్టుగా కిరణ్ కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం ట్రాఫిక్ ఎస్సైను కిరణ్ ఫ్లెక్స్ యజమాని శాలువాతో సత్కరించారు. అనంతరం పట్టణ ప్రముఖులు గాదె మాధవరెడ్డి మాట్లాడుతూ. ఒత్తిడితో కూడుకున్న జర్నలిజంలో ఉంటూ ఫ్లెక్స్ ప్రింటింగ్లో రాణించడం సాధ్యమైన విషయం కాదని అన్నారు. రానున్న రోజుల్లో వ్యాపారంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వార్షికోత్సవం రోజు వృద్ధులకు, యాచకులకు అన్నదాన కార్యక్రమం చేయడం ఉన్నతమైన ఆలోచన అన్నారు.

### యాచకులకు అన్నదాన కార్యక్రమం

కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వార్షికోత్సవం సందర్భంగా బస్టాండ్, రామాలయం ఏరియా లతో పాటు పట్టణ ప్రధాన రహదారుల్లో ఉన్నటువంటి 50 మంది వృద్ధులకు, యాచకులకు భోజనం ప్యాకెట్లతోపాటు వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళీ, మీడియా మిత్రులు శ్రీనివాస్, సుధీర్, పండు,జీవన్, శ్రేయోభిలాషులు మోహన్ ట్రైలర్స్, బాలు, రవి కుమార్, గోపి,వినయ్, రవి,పులి ప్రసాద్, తెనాలి, పవన్, సాయి,శశి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారులకు 30% పిఆర్సీ పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-2021 నుండి బకాయి ఉన్న వేతనాలను చెల్లించిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**-హర్షం వ్యక్తం చేసిన ఉద్యమ కళాకారులు**




రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 31 (అక్షరం న్యూస్): తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ కళాకారులకు గత ప్రభుత్వం 583 మంది కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి వారికి తెలంగాణ రాష్ట్రంలో తగిన గౌరవం ఇచ్చిందని సిరిసిల్ల జిల్లా సంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎడమల శ్రీధర్ రెడ్డి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నెలకు 24,514 రూపాయల గౌరవ వేతనం ఇచ్చి 2021 నుండి వేతనాలు నిలిపివేసిందని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2021 నుండి బకాయి ఉన్న వేతనాలను చెల్లిస్తూ 30% పిఆర్సీ పెంచినందుకు హర్షం వ్యక్తం చేశారు. వరంగల్ బహిరంగ సభలో ఉద్యమ కళాకారులకు ప్రకటించిన ప్రకారం కడుపులో పెట్టుకొని చూసుకుంటామని మాట నిలబెట్టుకున్నారని అన్నారు. 583 మంది కళాకారులకు పిఆర్సీ 30% పెంచి 24,514 ఉన్న జీతాన్ని 31 868 రూపాయలకు పెంచి కళాకారుల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపారని ఆనందం వ్యక్తం చేశారు. కళాకారులకు సముచిత స్థానాన్ని ఇచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపినటువంటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కకు, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు, జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కరీంనగర్ జిల్లా స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ కు, వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ కు, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డికి తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఇకనుండి కాంగ్రెస్ ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ధి పథకాలను 33 జిల్లాలలో ఊరురా ఇంటి ఇంటికి చేరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎడమల శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీరాముల రామచంద్రం, సీనియర్ సారథి కళాకారుడు ఆకునూరి దేవయ్య, గడ్డం దేవయ్య, గడ్డం శ్రీనివాస్, వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, ప్రధాన కార్యదర్శి వంతడుపుల ఝాన్సీ, పూడూరు సంజీవ్, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, అంతడుపుల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాసుపత్రి పై దయ చూపండి

- ప్రభుత్వ వైద్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి.
- భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యులు వైద్య సిబ్బందిని నియమించాలి
- సిపిఐ ఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష.



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 31/ అక్షరం న్యూస్ : ధర్మాస్పత్రి పై దయ చూపండి. ప్రభుత్వ వైద్యాన్ని కాపాడండి. పేదవాడికి ప్రభుత్వ వైద్యం అందకుండా చేస్తున్న కుట్రను తిప్పికొట్టండి... నిదదీస్తూ సీపీఐఎం చేపట్టిన నిరసన దీక్షలి

నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో అతిపెద్ద చరిత్ర కలిగి ఉన్న 200 పడకల ఆసుపత్రి పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వీడాలని.హాస్పిటల్ లో పోస్టులన్నీ భర్తీ చేయాలని సిపిఎం పార్టీ భద్రాచల%శీ% పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరసన నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను భద్రాచల%శీ% ప్రముఖులు భద్రాద్రి కళాభారతి అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ నిరసన దీక్ష శిబిరాన్ని మాట్లాడుతూ ఈ హాస్పిటల్ కు చుట్టుపక్క ప్రాంతాల గిరిజన ప్రాంతాల ప్రజలుఅలాగే అనేకమంది పేదవారికి నిరంతరం అందుబాటులో ఉండి ఏజెన్సీ ప్రజల ప్రాణాలు రక్షిస్తుందని అన్నారు. అటువంటి ఏజెన్సీ సంజీవని గా పిలవబడే ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏరియాస్పత్రి సమస్యపై సిపిఎం పార్టీ చేపట్టిన నిరాహార దీక్ష సబబేనని వెంటనే ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు డాక్టర్స్ ని ఇతర సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గతంలో కలెక్టర్ ని ఐటీడీఏ పీవో ని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ని కలిసి వినతి పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇక్కడున్న పరిస్థితులకు ప్రత్యక్ష సాక్షి స్థానిక ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావు ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడం వల్ల ఆయనే స్వయంగా వచ్చి డెలివరీలు చేసి అసెంబ్లీకి వెళ్ళటం జరిగిందంటేనే ఇక్కడున్న పరిస్థితికి అద్దం పడుతుందని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఈ ప్రాంత శాసన సభ్యులుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమస్యలపై చర్చించి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బందిని నియమించేలాగా చర్చించే బాధ్యత శాసనసభ్యులు వెంకటరావు పై ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే భద్రాచలం పట్ల గత ప్రభుత్వాలు నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించడం వల్లనే చిన్న గోదావరి వచ్చిన అనేక ప్రాంతాలు గోదావరి ముంపుకు గురవుతున్నాయని స్లూయిసులు దగ్గర లీకేజీలు పూడ్చడంలో గాని మోటర్లు పెట్టడంలో గాని ఇరిగేషన్ సిబ్బంది సరైన చర్యలు తీసుకోకపోవడం వలన 50 అడుగుల కే కొత్త కాలనీఏ ఏం సి కాలనీలో వరద నీరు ప్రవహిస్తుందని విమర్శించారు. వరద పర్యటనకు వచ్చినటువంటి రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఒక చుక్క కూడా భద్రాచల%శీ% లో నీట మునగనివ్వనని చెప్పినందున ఆ దిశగా చర్యలు చేపట్టాలని నర్సారెడ్డి డిమాండ్ చేశారు. ఇ ప్పటికైనా భద్రాచలం పట్ల వివక్షను విడనాడి ఏరియా ఆసుపత్రిలో వైద్యులను నర్సులను ఇతర సిబ్బందిని వెంటనే నియమించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఇక్కడ పనిచేస్తున్న సానిటేషన్ కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని ఆ వేతనాలను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఆసుపత్రి సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలను ప్రజాసంఘాలను స్వచ్ఛంద సంఘాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. సిపిఎం చేస్తున్న నిరాహార దీక్ష శిబిరానికి లైన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వర రావు సీనియర్ లైన్ మెంబర్ యోగి సూర్యనారాయణ ర ఫాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప ఫాస్ట్ సెక్రెటరీ డి రాజు తదితరులు సంఘీభావం తెలుపగా సాయంత్రం దీక్షను ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి రోటరీ క్లబ్ కార్యదర్శి విద్యాసాగర్ ట్రెజర్ శ్రీనివాస్ నిమ్మరసం ఇచ్చి విరివింపజేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట్ రామారావు,పి సంతోష్, లీలావతి , పట్టణ కమిటీ సభ్య,డి లక్ష్మి, నాగరాజు, కుంజ శ్రీను , లక్ష్మణ్ ,ఫిరోజ్, కోరాడ శ్రీను, రత్నం భూపేందర్, రవి,డి రాఘవయ్య, కనక శ్రీ , కుంజా విజయ ,వెంకన్న, ఆది, పోసి ,సక్కుబాయి, సుశీల, లక్ష్మణ్, సరోజినీ,కాకారమణా, ఎస్కే చోటేమా, అలీమా, గణపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





ఖమ్మం/ తల్లాడ జూలై 31 (అక్షరంన్యూస్)

రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ధరణి, ప్రజావాణి, ధృవీకరణలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల స్థాయిలో రెవిన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ప్రజల సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలంలోని డిటి, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అన్ని క్యాటగిరిలకు చట్టాలపై అవగాహన కలిగేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రెవిన్యూ అధికారులకు సబ్జెక్ట్ పై పూర్తి నాలెడ్జ్ ఉండాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం స్పందించలేదు అనే మాట రావద్దన్నారు. ధరణి దరఖాస్తులు సమర్పించెప్పుడు మాడ్యూల్ ప్రకారం సంబంధిత అన్ని డాక్యుమెంట్లు జతచేయాలన్నారు. డాక్యుమెంట్ల పరిశీలన పక్కాగా చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు సమర్పించిన నెలలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి మండల తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని, దరఖాస్తు పెట్టే ముందు దరఖాస్తుదారునికి పూర్తి అవగాహన కలిగేలా గైడ్ చేయాలని అన్నారు. ప్రతి సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టాలని, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రజావాణిలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సోమవారం సాయంత్రం శాఖల వారిగా దరఖాస్తుల పరిష్కారం పై నివేదిక సమర్పించాలని అన్నారు. ప్రతి శుక్రవారం శాఖాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, స్వీకరించిన అర్జీలపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగొద్దని కలెక్టర్ అన్నారు. ఎస్టీ, ఎస్సి, మానవ హక్కుల, గ్రీన్ ట్రిబ్యునల్ తదితర కమీషన్లకు నివేదికలు సమయంలోగా సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసీల్దార్లు జారీచేసే కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణల దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా జారీ అయ్యేలా చూడాలన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల పరిశీలన పెండింగులు లేకుండా వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఫెన్సింగ్, ప్రభుత్వ భూమి అని నామసూచికల ఏర్పాట్లు చేయాలన్నారు. చెరువుల భూముల విషయమై ఇర్రిగేషన్, రెవిన్యూ, గూగుల్ మ్యాపులు సరిచూసుకొని భూముల ఆక్రమణలు కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, ఆర్ఐ లు, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం లో బోధన జరుగుతున్నట్లు తెలిపిన జిల్లా కలెక్టర్

**విద్యార్థులతో మమేకమై విద్యా ప్రమాణాలు పరిశీలించిన...**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





ఖమ్మం/ తల్లాడ జూలై 31 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నట్లు, సద్వినియోగం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, స్థానిక రోటరీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసి, బుధవారం పాఠశాల భోజనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులతో మమేకమై విద్యా ప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇచ్చారా, పాఠ్య పుస్తకాలు అందించారా, పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం నాణ్యత వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్లు, కనీస వసతులు పరిశీలించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి చదవడంతో పాటు, క్రీడలు, వ్యాయామం అవసరమని గుర్తించిన కలెక్టర్, పిల్లలకు పాఠశాలలో సరైన గ్రౌండ్ లేదని గ్రహించారు. పాఠశాల ప్రక్కనే వీధి వ్యాపారుల ప్రాంగణం ఉపయోగంలో లేక ఖాళీగా ఉండడంతో, పాఠశాల విద్యార్థులకు అట్టి వీధి వ్యాపారుల ప్రాంగణంలో క్రీడా సదుపాయ కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని పరిశీలించి, రోటరీ నగర్ పాఠశాల విద్యార్థులకు క్రీడల కోసం ఏర్పాట్లకు అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ తనిఖీ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, పాఠశాల హెచ్ఎం పి.పద్మ, ఉపాధ్యాయులు డివి. నాగేంద్ర బాబు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



మెదక్, బ్యూరో, హత్నూర, జూలై, 31( అక్షరం న్యూస్ ):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997, 19 98 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు 26 సంవత్సరాల తర్వాత ఒకే వేదిక లో బుధవారం రోజున ఏర్పాటు చేసుకున్నారు మండల పరిధిలోని ఒక ఫంక్షన్ హాల్ లో ఆత్మీయంగా స్నేహితులు ఒకరినొకరు పలకరిస్తూ ఆ లింగనాల చేసుకుంటూ ఉపాధ్యాయులు గురువులు ఫకీర్ మహమ్మద్ నవాబ్ రెడ్డి విట్టల్ రాములు నర్సింలు శివానంద్ శ్రీనివాస్ ఫజల్ భాయ్ లను ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడి ప్రాణం కాపాడాలని తల్లిదండ్రుల వినతి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) జులై 31 : మండలంలోని మండెలగూడెం గ్రామానికి చెందిన బాబు, కళ్యాణి దంపతులకు కొద్దిరోజుల క్రితం బాబు జన్మించాడు. పుట్టుకతోనే శ్వాసకోశ నాళం, ఆహార నాళం అతుక్కుపోయింది. గుండెలో రంధ్రం పడింది. ఒకే కిడ్నీతో బాధపడుతున్నాడు. హైదరాబాద్ బోడుప్పల్లోని అంకుర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, ఆపరేషన్ కు రూ.7 లక్షలు కావాలని పేద కుటుంబానికి చెందిన ఆ తల్లిదండ్రులు వాపోతున్నారు. దాతలు ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## బోధకాలు నివారణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి...



జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...

మహబూబాబాద్ /గార్ల /జులై 31/అక్షరం న్యూస్...

బోధకాలు నివారణకై వైద్యులు, సిబ్బంది ప్రతిఒక్కరూ కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా,ఐ.డి.ఓ.సి లోని కాన్ఫరెన్స్ హాలులో వైద్య శాఖ ఆధ్వర్యంలో బోధకాలు నివారణకు యాక్షన్ ప్లాన్ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, ఆగస్టు 10 నుండి 25 వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న ఎండీఎ (మాస్ డ్రగ్ అడ్మిస్ట్రేషన్) బోధకాలు వ్యాధి నివారణకు రెండేళ్ల వయసు దాటిన వారంతా డిఈసీ, ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా ప్రజలకు అవగాహనా కల్పించాలని అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఆశా, ఏఎన్. ఎం., అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ , స్వయం సహాయక బృందాల సభ్యులు బృందంగా ఏర్పడి,పలు సేవా సంఘాల సభ్యులను కలుపుకొని ఇట్టి కార్యక్రమముపై ప్రజలకు అవగాహన పరచాలని, పట్టణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది,మునిసిపల్ సిబ్బంది తో పాటు ప్రజాప్రతినిధులు సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ముఖ్యంగా జిల్లాలోని పాఠశాలల్లో, హాస్టళ్లలోని విద్యార్థులకు ప్రత్యేక దృష్టితో మాత్రల పంపిణీని జరిగేలా అధికారులు చూడాలన్నారు. ఇందులో భాగంగా 10 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు బూత్ లెవల్ లో మాత్రలు పంపిణీ ఉంటుందని, 13 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు ఇంటింటి కార్యక్రమంలో మాత్రలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని, మిగిలిన వారికి 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు మాత్రలు మింగించబడునని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్ పి సీఈఓ నర్మద, జిల్లా వైద్యశాఖ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి , డిడబ్ల్యూఓ వరలక్ష్మి, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు,డి.ఐ.ఈ.సి అధికారి డాక్టర్ వెంకట్రాములు, ప్రోగ్రామ్ అధికారులు వివిధ మండలాల వైద్యాధికారులు, బిసి, ఎస్సి, ట్రైబల్, మైనారిటీ హాస్టల్ అధికారులు, డఈఓ రామారావు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ని కలిసిన బిఆర్ఎస్ నాయకులు




మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జూలై 31(అక్షరం న్యూస్)

కొత్త గూడ మండలం లోని ఇటీవల జరిగిన ఎస్ఐల బదిలీల్లో భాగంగా కొత్తగూడ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై కుశ కుమార్ ను బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సత్కరించి కాకతీయ తోరణం జ్ఞాపికను అందించి స్వాగతం పలికారు. ఎస్సై ని కలిసిన వారిలో ఒడిసిఎంఎస్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, మండల అధికార ప్రతినిధి బానోతు జవహర్ లాల్ నెహ్రూ, మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, అజ్మీరా రమేష్ నాయక్, దూదిమెట్ల లింగయ్య, ఉల్లెంగుల బాలకోమురు, సోలం శ్రావణ్ కుమార్, బానోత్ పరమేష్, తేజావత్ మురళి నాయక్, పసుల గట్టయ్య, వీరస్వామి,బంగారి నరేష్, రాజన్న, రాజేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...

- రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం...
- గ్రూప్ ఇన్సూరెన్స్ ద్వారా యాభై వేలు అందజేత...
- రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం...
- సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి...



మహబూబాబాద్ /గార్ల /జులై 31/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులు ఉండి అనారోగ్యంతో మరణించిన రైతు కుటుంబ సభ్యులకు సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి యాభై వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రైతుల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అలాగే 59 సంవత్సరాల లోబడి ఉన్న రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఉండి రుణాలు పొందిన రైతులు ఎవరైనా అనుకోకుండా ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో మృతి చెందితే డిసిసిబి ఖమ్మం వారి సౌజన్యంతో సంరక్షణ సంక్షేమ నిధి (గ్రూప్ ఇన్సూరెన్స్) ద్వారా మరణించిన రైతు కుటుంబానికి భరోసాగా 50 వేల రూపాయలు అందిస్తామని అందులో భాగమే ఇర్సులాపురం గ్రామానికి చెందిన చుంచు గురువమ్మ కుమారుడు చుంచు రంజిత్ కి అందించామని తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే బయ్యారం సొసైటీ లో 2845 మంది రైతులకు గాను మొదటి విడుతలో 436 మంది రైతులకు లక్ష లోపు, రెండో విడత రుణ మాఫీలో 342 మంది రైతులకీ మాఫీ వచ్చిందని మిగిలిన రైతులు కూడా వారి యొక్క ఆధార్ కార్డ్ పూర్తి వివరాలు సొసైటీలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో అనూష, సిబ్బంది సురేష్, రైతు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటించాలి

### సహకార సంఘం చైర్మన్ దేవేందర్ వు



కోహెడ/సిద్దిపేట,జూలై 31 (అక్షరం న్యూస్) అధికారంలోకి రాగానే ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి, వెంట వెంటనే ఉద్యోగాల భర్తీ చేస్తాం అని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 8 నెలలు దాటినా ఈరోజు వరకు ఉలుకు పలుకు లేకుండా ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు ఢిల్లీ పెద్దలను కలవడం తప్ప పరిపాలన మీద సోయి లేకుండా పోయింది. గడిచిన తొమ్మిది నెలలో గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ ల భర్తీ తప్ప కనీసం ఒక్క కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది లేదు. డీఎస్సీ అభ్యర్థులు పరీక్ష వాయిదా వేయాలని ఎంతగా ప్రాధేయపడ్డా కూడా కనికరం లేకుండా, వారికి సమయం ఇవ్వకుండా పరీక్ష నిర్వహించింది ఈ ప్రభుత్వం. అయినా సరే గ్రూప్స్ కి ప్రిపేర్ అయిన అభ్యర్థులు డీఎస్సీ కి ఎటువంటి ప్రిపరేషన్ లేకుండానే పరీక్ష రాశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టో లో పెట్టిన విధంగా మెగా డీఎస్సీ నిర్వహించి తెలంగాణలో అన్ని పాఠశాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలి అని డిమాండ్ చేస్తున్నానులి.

అసెంబ్లీ సమావేశాల ముందు రోజు ఈ సమావేశాలలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం అని మీడియా సాక్షిగా చెప్పినప్పటికీ, ఇంతవరకు అసలు నిరుద్యోగుల విషయం ప్రస్తావనకు కూడా రాకపోవడం అత్యంత బాధాకరం. ప్రభుత్వం ఏర్పడగానే కొత్త నోటిఫికేషన్లు వస్తాయి అన్న ఆశతో ఎంతో మంది నిరుద్యోగులు ఎదురు చేస్తున్నారు, కానీ వారి ఆశలు అడియాశలు చేస్తూ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎక్కినట్టు ఉన్నది. నిరుద్యోగుల విషయంలో వెంటనే స్పందించి వివిధ శాఖల్లో ఖాళీలను ప్రకటించి వెంటనే భర్తీ చేయాలి, లేదంటే నిరుద్యోగుల నిరసన జ్వాలలు చూడాల్సి వస్తుంది అని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. అలాగే ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి అని డిమాండ్ చేస్తున్నాను.ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు మాజీ సర్పంచ్ మంద రాజయ్య మాజీ ఉపసర్పంచ్ పేర్యాల లక్ష్మణ్ రావు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండ వెంకటస్వామి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బబురు శ్రీనివాస్ ఏఎంసి మాజీ డైరెక్టర్లు ముంజ సంపత్ జాలిగం చంద్రయ్య ఆరే జగదీష్ తలారి నరసయ్య లింగ చారి గ్రామ శాఖ యువత అధ్యక్షులు పెసరు సుధాకర్ వేల్పుల జాన్ మాజీ వార్డు సభ్యులు బాబు గాలి పెల్లి బాబు పోతు సుదర్శన్ ఎడ్ల యాదగిరి ఎడ్ల కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



గంజాయి,దొంగతనం కేసులలో నింధితులుగా ఉన్న వారు వారి నెరప్రవృతిని మార్చుకోవాలి

రాజన్న సిరిసిల్ల/గంభరావుపేట/జూలై 31 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి,దొంగతనం కేసులలో పట్టుబడిన వారికి ఈ రోజు స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించి తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధాలలని లేనియెడల హిస్టరీ షీట్స్,పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.జిల్లాలో గతంలో గంజాయి,దొంగతనం కేసులలో ఉన్న పాత నెరస్థులపై పోలీస్ నిఘా ఎప్పుడు ఉంటుందని,వారు తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధాలలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని,గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని,జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ %ు% డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని,గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు.

అనంతరం గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు,నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్,పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు.సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండాలని,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ శ్రీనివాస్,ఎస్.ఐ రామ్మోహన్,సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య చేసిన వ్యక్తిని రిమాండ్ కు తరలింపు



మద్నూర్ /జులై 31 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

గత వారం రోజుల క్రితం మొఘ గ్రామానికి చెందిన లక్ష్మణ్ గొండ మీర్జాపూర్ బ్రిడ్జి వద్ద అనుమానస్పదంగా మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిన విషయం. మద్నూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కేసు ను పర్శిలించి సాంకేతిక పరిజ్ఞానం తో లక్ష్మణ్ గొండ ను హత్య చేసిన వారి గుర్తింపు కోసం దర్యాప్తు చేపట్టడం జరిగింది. బుధవారం రోజున బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. నరేష్ హత్య కేసును చెధించి హత్య చేసిన వ్యక్తి సాయిలు ను చాక చాక్యంగా పట్టుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది. కేసు వివరాలు ఈ విధంగా ఉన్నాయి డో%శీ%గ్లీ మండలం మొఘ గ్రామస్తుడు లక్ష్మణ్ గొండ రైతు రుణ మాఫీ గురించి ఇంటి నుండి బయలు దేరడం జరిగింది. మీర్జాపూర్ గ్రామ బ్రిడ్జి వద్ద అందజా రాత్రి 10 గంటల సమయంలో సాయిలు అనే వ్యక్తి లక్ష్మణ్ గొండ వద్ద ఉన్నటువంటి 1000 (ఒక వెయ్యి ) రూపాయల కోసం బండారయి తో కొట్టి కొట్టడం జరిగిందని సాయిలు నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది. మద్యపానానికి బానిసై డబ్బుల కోసం లక్ష్మణ్ గొండను హత్య చేయడం తో నిందితుడిని రిమాండ్ కు పంపడం జరిగిందని సి. ఐ. జె. నరేష్ తెలిపారు.

## ఎంబీఏ హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్ మెంట్ కోర్సుల్లో ప్రవేశాలు...

హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, ఎంబీఏ హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్ మెంట్ పేరిట ఇటీవల ప్రారంభించిన కొత్త కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నట్టు కోర్సు సమన్వయకర్త డాక్టర్ ఐ.బీ.రాజు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ మెడిక్ జోన్ (ఏఎంటీజెడ్), అకాడమీ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ (ఏహెచ్ఏ)ల సంయుక్త సహకారంతో దీనిని ప్రారంభించామన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు తదుపరి తరం నాయకులను రూపొందించే లక్ష్యంతో ఈ రెండేళ్ల పూర్తికాల ఎంబీ ఏ కోర్సును ఆరంభించామని, ఆరోగ్య సంరక్షణ రంగంలోని చిక్కులతో అధునాతన నిర్వహణ పద్ధతులను ఇది అనుసంధానిస్తుందని డాక్టర్ రాజు తెలిపారు. హెల్త్ కేర్ పరిశ్రమ నిపుణులతో అనుసంధానం కావడానికి, ఆరోగ్య పరిరక్షణ రంగంలోని ఆధునిక ధోరణలతో పాటు ఆ రంగ అభివృద్ధిపై కూడా అవగాహన ఏర్పరచుకునే వీలుందన్నారు.ఈ కోర్సు చదవాలనుకునే ఔత్సాహికులు గీతం వెబ్ సైట్ (%ష్ట్రజూం://ఖజూజూశ్రీఎ. స్త్రఱ్మఎ.వసబ%/) ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని డాక్టర్ రాజు తెలిపారు.ప్రతిభావంతులైన విద్యార్థులకు, ఆర్థిక అవసరం ఉన్నవారికి ఉపకార వేతనాలు (స్కాలర్ షిప్ లు) అందుబాటులో ఉన్నాయన్నారు.అర్హత, ప్రవేశ వివరాలు, స్కాలర్ షిప్ గురించి మరింత సమాచారం కోసం పి.మల్లేశ్వరరావు 99 488 777 55ని సంప్రదించాలని ఆయన సూచించారు.

## నేడు మండల కేంద్రంలో ధర్నా ని జయప్రదం చేయండి.



తిమ్మిడి హనుమంతరావు.

హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మి డి హనుమంతరావు అన్నారు. బచ్చోడు లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకుడు ఎన్నబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ గోడ పోస్టర్ ఆవిష్కరణ లో పాల్గొన్న తిమ్మి డి హనుమంతరావు ఈ విధంగా అన్నారు. రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇల్లు, ఇండ్ల స్థలాలు, అరులైన వారందరికీ ప్రభుత్వ వాగ్దాన ప్రకారం పెన్షన్లు ఇవ్వాలని. రైతాంగ రుణాలను రద్దు చేయాలి. వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని. నిరుద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, పోడు సాగుదారులకు పట్టాలిచ్చి వాళ్ళకు హక్కులు కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయలు జీవన భృతిని వెంటనే అమలు చేయాలని. భావన నిర్మాణ కార్మికులకు ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనం అమలు చేయాలని. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ బకాయాలను వెంటనే చెల్లించాలని. ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని. బోదకాలు బాధితులకు సదరం సర్టిఫికెట్ ఇచ్చి వికలాంగులుగా గుర్తించి నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని తదితరుల డిమాండ్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వ అమలు చేయాలని ఆగస్టు ఒకటో తారీఖున ఉదయం 10 గంటలకు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరిగే ప్రదర్శన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.. శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీలకు కాలనీలు ఇచ్చి ఇప్పటికి 80 సంవత్సరాలు అవుతున్నది అవి శిధిల వ్యవస్థలో ఉన్నవి వాటి స్థానంలో కొత్త ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బచ్చోడు గ్రామ కార్యదర్శి వెన్నబోయిన శ్రీనివాసరావు. గొర్రెపాటి శ్రీను. జనక భద్రమ్మ. గొర్రెపాటి బిక్షం. పి డి ఎస్ యు మండల నాయకుడు తిమ్మి డి రఘుబాబు. గొర్రెపాటి సైదులు. గొర్రెపాటి రామచంద్రు. గొర్రెపాటి ఉప్పలి. నందిపాటి లచ్చయ్య. గొర్రెపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా డేంగు వ్యాధులపై అవగాహన సదస్సు



హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

వరంగల్ మహానగర పాలక సంస్థ ,హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ మార్కాజి స్కూల్లోని విద్యార్థులకు డెంగ్యూ మలేరియా వ్యాధి నిర్మూలన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ మహానగర పాలక సంస్థ బయాలజిస్ట్ మాధవరెడ్డి పాల్గొని అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉట్ల గ్రామంలో పుట్టగొడుగుల వెలుస్తున్న అక్రమ వెంచర్లు అక్రమ షెడ్లు





616 అక్రమ వెంచర్ ప్రహరీ నిర్మాణానికి మూడు నోటీసులు ఇచ్చి గోడ కూల్చని వైనం

అక్రమవెంచర్లకు అధికారుల అండదండలు

గ్రామ కార్యదర్శి కూల్చడానికి సిద్ధంగా ఉన్న స్పందించిన డిపిఓ ఎంపీ ఓ

ముడుపుల కోసమేనా నోటీసులు చెప్పండి అధికారులు

అధికారులు తీరుపై ముక్కున వేలేసుకుంటున్న గ్రామ ప్రజలు

హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్) జిన్నారం మండలం లోని ఊట్ల గ్రామంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెచర్లు మూడుసార్లు కంప్లీట్ చేసిన చుట్టూ వున్నా ప్రహరీ గోడను తాకనైనా తకలేదు ఊట్ల గ్రామ కార్యదర్శి ఎం పి ఓ అనుమతి ఇస్తే తక్షణమే చుట్టూ వున్నా ప్రహరీ గోడని కూల్చేస్తా మని తెలిపారు నూతనంగా వచ్చిన ఎం పి ఓ కీ అక్రమ వెంచర్ విషయాలు తెలియవని కార్యదర్శి తో చేర్పించి అది అక్రమమైన వె%శీ%చ్చర్ అయితే తగిన చెర్యలు తీసుకుంటాం అని తెలిపారు

చేర్చలు చేసిన తరువాత కూడా వెచ్చర్ ని కూల్చాకుంటే కలెక్టర్ కీ కంప్లీట్ చేస్తాం అని గ్రామ ప్రజలు తెలిపారు

## పేరే ధనమ్మ మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రనికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పేరె రమేష్ తల్లి ఈరోజుఉదయం మృతి చెంది%శీ%ది. వారి కుటుంబానికి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రత్తి పెల్లి యాదయ్య, అందే యాదయ్య, యూసుఫ్ ఖాన్,రాచకొండ రమేష్ బాబు, దూసరి వెంకటేష్ గౌడ్,ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు, చింతల సత్యనారాయణ, విడం సాయి కిషోర్, రేవనపల్లి గోపాల్, సికిల మెట్ల హెమెందర్, పెదగోని గిరి, కాలే వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు రాచకొండ గిరి తదితరులు పాల్గొన్నారు.

## నాగాన్ గండి కుంట ను మాయం చేసి అక్రమ వెంచర్ నిర్మిస్తున్న రియల్





కుంటాను మాయం చేసి మట్టితో నీ%శీ%పేసి చుట్టురా ప్రహరీ గోడను నిర్మించిన వైనం

భామన్ చెరువు నుండి వచ్చే నీరు ఊట్ల గ్రామనికి వచ్చే నీటి కాలువను కూడా తగ్గించి ప్లాట్లు సెట్ అయ్యే విధా%శీ%గా వంకర తినకరగా కాలువను మర్చి రెండు పైపులు వేసి చుట్టురా ప్రహరీ గోడ నిర్మాణం

రైతులకు వెళ్ళడానికి కూడా దారి లేకుంకుండా చేసి ప్లాట్ల అమ్మక్కలు

నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహారిస్తున్న అధికారులు

హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

ఊట్ల గ్రామంలో కుంటలు చెరువులు మాయం చేసి వెచర్లు గా మారుస్తున్నారు ఎకరాలో కొని రోడ్లు వేసి గుట్టలో రిజిస్టేషన్ చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు సప్పంది గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా వేసే వెచర్లు కబ్జాలు లాంటిటివి చేయకుండా అధికారులు సపందించి ప్రహరీ గోడని కూల్చేసి నాగన్ గండి కుంటాను కాపాడాల్సిందిగా ప్రజలు ఆవేదన

## కోహెడ మండల కేంద్రంలో ఇండ్ల మీదుగా ఉన్న కరెంటు వైర్లు తొలగించండి





హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలంలో కొత్తగా కాలనిలుగా ఏర్పాటు అవుతూ ఇండ్లు కట్టుకొనే కాలనీల్లో కరెంటు స్తంభాలు వేసి లైన్ ఇవ్వలాని కోరారు

కోహెడ సబ్ స్టేషన్ ఏఈ రవీందర్ కి బిజెపి శ్రేణులతో కలిసి వినతిపత్రం అందజేసిన అనంతరం ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ కోహెడ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ వెనకాల ఉన్న కాలనిలో ఇండ్ల మీదుగా 11.కే.వి. కరెంట్ లైన్ ఉన్నదని గతంలో చాలాసార్లు మొరపెట్టుకొన్న సందర్భంలో విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి వీలైనంత తొందరగా పోలీస్ స్టేషన్ ముందువైపున నుండి 11.కేవీ. లైన్ తిస్తామని చెప్పినప్పటికీ నేటికి ఆచరణలో కనబడకపోవడంతో తరుచూ ప్రమాదాలు సంభవిస్తున్న విషయాన్ని మరోసారి విద్యుత్ శాఖ అధికారులకు గుర్తుచేస్తూ త్వరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆ వాడ ప్రజల తరపున విజ్ఞప్తి చేశామన్నారు ఏఈ కి కూడా ఉన్నతాధికారులకు చెప్పాము త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని చెప్పారన్నారు

అలాగే ఎదుగుతున్న కోహెడ మండల కేంద్రంలో కొత్త కొత్తగా కాలనీలుగా ఏర్పడుతున్నాయి కొత్తగా ఇండ్ల నిర్మాణాలు చేసుకొని అందులో నివసిస్తున్నారు వారి ఇంటికి విద్యుత్ కనెక్షన్లు తీసుకురావాలన్నారు దూర ప్రాంతాల నుండి తీసుకున్నప్పటికీ ఆ కాలనీల్లో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో విధి దీపాలు లేకుండా చిమ్మని చీకట్లో ఉంటున్న పరిస్థితులు ఉన్నాయి కాబట్టి అట్టి ప్రాంతాలను గుర్తించి నూతన స్తంభాలు ఏర్పాటు చేస్తే గ్రామ పంచాయతీ నుండి విధి దీపాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది కాబట్టి విద్యుత్ శాఖ అధికారులు చొరవ తీసుకొని కొత్త కాలనీల్లో కొత్త కరెంటు స్తంభాలు కరెంటు లైన్ ఇవ్వాలని ప్రజల పక్షాన కోరిన నేపథ్యంలో ఏఈ గారు ప్రభుత్వ గైడెలెన్స్ ప్రకారం గ్రామ పంచాయతీ లేదా సదరు ఇంటి యజమాని కరెంటు స్తంభాలకు వైర్ కు డిడి కడితేనే వేయడానికి మాకు ఆదేశాలు ఉన్నాయని చెప్పిన నేపథ్యంలో ఇలాంటి సమస్యలు ఒక్క కోహెడలోనే కాకుండా యావత్ మండల వ్యాప్తంగా ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో పాలకవర్గాలు లేనందున ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోని గ్రామ పంచాయతీ ల ద్వారానే కరెంటు స్తంభాలు వైర్లకు డీడీలు చెల్లించి కరెంటు ఇప్పించాలని కోరారుబిలి ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్ యాదవ్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రామంచ రాంచంద్రరెడ్డి బిజెపి నాయకులు కొండబత్తిని సతీష్,మామిడి కరుణాకర్ గౌడ్, బిజెవైఎం నాయకులు బండ సుమన్ యాదవ్, బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడు ముంజ సాగర్ గౌడ్,బూత్ అధ్యక్షుడు ఉత్తునూరు శ్రీకాంత్, బిజెపి నాయకులు ఎడ్ల రాజు, పందిపల్లి రవి, తదితరులున్నారు

## రైస్ మిల్ డైవర్స్ కోదాడ యూనియన్ ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి అకాల మరణం .



హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన కోదాడ ప్రాంత పారబోయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్(ఐ ఎన్ టి యు సి )ప్రధాన కార్యదర్శి స్వర్గీయ భీమీశెట్టి వెంకటేశ్వర్లు పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళు లర్పిస్తున్న, రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎరగాని నాగన్న గౌడ్, సందర్భంగా మాట్లాడుతూ భీమిశెట్టి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని గౌరవ మంత్రివర్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి , ఎంఎల్ఏ పద్మావతి యొక్క సహకారంతో ఆదుకుంటామని, తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసినారు,, కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు కాసర్ల శ్రీనివాసరావు, సలిగంటి జానయ్య ఉప్పు శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు,

## నవాబుపేట గ్రామంలో ఓపెన్ జిమ్ కు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో గ్రామ అభివృద్ధికి 18 లక్షలు మంజూరు

హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

హుస్నాబాద్ నియోజకవర్గం లో ఈరోజు నవాబుపేట గ్రామంలో ఓపెన్ జిమ్ కి భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లో నవాబుపేట గ్రామానికి మంత్రిగారి చొరవతో దాదాపు 18 లక్షలు మంజూరు చేయడం జరిగింది రైతుల పార్టీ కాంగ్రెస్ పార్టీ అలానే అభివృద్ధి అనేది కాంగ్రెస్ పార్టీతోనే జరుగుద్దని అన్నారు, ప్రజా పాలన అంటే ఇలాగే ఉంటుంది అని అన్నారు ఎన్నికల ఇచ్చినట్టే మాట నిలబెట్టుతుంది కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పార్టీ అని అన్నారు... ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్న..జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్లె రవీందర్, జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ, జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు బోయినీ వేణుగోపాల్, మండల యూత్ నాయకులు గొట్టే రఘుబాబు, వరుకొలు సంతోష్, జిల్లా వికలాంగుల కన్వీనర్ కంది నాగరాజు,గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కోక్కీస శ్రీనివాస్, బిసి సెల్ అధ్యక్షుడు పిల్లి కొమురయ్య, గ్రామ కో ఆప్షన్ నెంబర్, ఠాగూర్ జితేందర్ సింగ్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు రాణా ప్రతాప్ సింగ్, మాజీ వార్డ్ నెంబర్ మాద శ్రీనివాస్, ఠాగూర్ దిలీప్ సింగ్,మర్రి బాలయ్య,మహంకాళి రవి, పిల్లి సామి, గూళ్ళ శ్రావణ్, తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# పాకాల సరస్సు కు జలకళ



హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)వరంగల్ జిల్లా ఖానాపురం మండల పరిధిలోని పాకాల సరస్సు నీటిమట్టం బుధవారం 30 అడుగులకు చేరుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద నీరు పాకాల సరస్సులోకి వచ్చి చేరడంతో సరస్సు నీటిమట్టం 30.3 అడుగులుగా నమోదయింది. వరద నీరు సరస్సులోకి వస్తే కొన్ని రోజుల్లోనూ అలుగుపడుతుందని రైతులు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు .పూర్తిస్థాయి నిండితే రెండు పంటలు పండుతాయని రైతులు అభిప్రాయపడుతున్నారు. సరసు పరివాహక ప్రాంతంలో వందల ఎకరాలు సేద్యం చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని రైతులు అంటున్నారు.

# భూమి తీసుకున్నారు పరిహారం మరిచారు



.. యాతాలకుంట రైతుల ఆవేదన.

మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రత్యేక చొరవ చూపి పరిహారం ఇప్పించాలి.

రైతులపై దయ చూపండి... పరిహారం ఇవ్వండి.

హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

లక్షల ఎకరాలు సస్య శ్యామలంగా ఉండాలంటే సీతారామ ప్రాజెక్ట్ ఎంతో కీలకమైంది ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు ప్రతిష్టాత్మకంగా చేపట్టింది సీతారామ సక్సెస్ అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరుకి ఇబ్బంది ఉండదు అనే ఉద్దేశంతో, రైతు ఆర్థికంగా బలపడేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది అని ఎందరో రైతుల త్యాగఫలం సీతారామ ప్రాజెక్ట్ ఎంతో వేగవంతంగా నడిచే ప్రాజెక్టుకు రైతులు భూములు ఇచ్చినా ఫలితం రాకపోవటం ఎంతో నిరాశగా ఎదురుచూస్తున్నారు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. నమ్ముకున్న పొలం పోయింది, పరిహారం రాలేదు దిక్కుతోచని స్థితిలో యథాలకుంట రైతుల దయనీయ స్థితి. మండల పరిధిలోని యాతాలకుంట గ్రామంలో సుమారు 20 మంది రైతులకు పరిహారం అందక కొన్ని సంవత్సరాలనుంచి ఇబ్బంది పడుతున్నారు. సర్వేలన్నీ అయిపోయి మొక్కలకు, బోర్లకు పరిహారం ఇచ్చారు కానీ భూమికి మాత్రం పరిహారం ఇవ్వలేదు అంటున్నారు. సుమారు 20 మంది రైతులకు 4.70 కోట్లు పరిహారం రావాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు 2019 సర్వే జరిగింది మొదటి టోకెన్ గా రు ..5 కోట్లు విడుదల చేశారు, రెండవ టోకెన్ గా మరో రూ..5 కోట్లు విడుదల చేయగా, మూడో విడత టోకెన్ 4.70 కోట్లు విడుదల చేయాల్సి వుంది, కానీ ఇంతవరకు విడుదల చేయకపోవడం రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆ గ్రామంలో సీతారామ ప్రాజెక్టు గురించి కోర్టు కేసులు మాత్రం 4 లేదా 5 మాత్రమే ఉన్నాయని, ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు వాటిని పక్కనపెట్టి మిగిలిన వారికి పరిహారం ఇస్తే సంతోషపడతామని అంటున్నారు. ఈ విషయాన్ని మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ పరిశీలించి త్వరగా పరిహారం అందేలా చూడాలని వారు కోరినారు. ఆవేదన వ్యక్తం చేసిన వారిలో రైతులు తుర్పా భానుచందర్, గడిపర్తి వెంకటేశ్వరరావు, వలసపల్లి రమేష్, బాల శ్రీనివాసరావు, జెర్రీపోతుల పిచ్చయ్య, వలసపల్లి నాగేశ్వరరావు తదితరులు వున్నారు.

# వ్యవసాయ బావులు వద్ద మోటర్లు ఎత్తుకు వెళ్ళిన దుండగులను పట్టుకున్న ఎల్కతుర్తి పోలీసులు



హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో గత రెండు నెలల నుండి సూరారం దండేపల్లి కోతుల నడుమ వల్బాపూర్ గ్రామాలకు చెందిన ఎస్సారెస్పీ కెనాల్ ఆనుకొని ఉన్న రైతుల పొలాల వద్ద నుండి మోటర్లు ఎత్తుకు వెళ్ళిన 8 మంది దుండగులను ఎల్కతుర్తి సర్కిల్ పోలీస్ మరియు సి ఎస్ ఎస్ పర్యవేక్షణలో వారి వద్ద నుండి 2,70,000 విలువగల 9 మోటార్లను పట్టుకోవడం జరిగింది వారు ఎల్కతుర్తి వల్లభాపూర్ సూరారం పోతుల నడుమ గ్రామస్తులుగా గుర్తించారు వారు తాగుడుకు బానిసై జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలియజేశారు ఎనిమిది మందిని అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై రాజ్ కుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై రాజ్ కుమార్ సిసిఎస్ఐ అబ్బాయా ఎస్సై ఎం రాజు హెడ్ కానిస్టేబుల్ సాంబశివయ్య కానిస్టేబుల్ ఈ నరసింహులు కానిస్టేబుల్ బక్కయ్య సోమేశ్ నాయక్ కృష్ణమోహన్ వీరస్వామి రాజు తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో 25 నుండి 50 సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

# రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ను తక్షణమే ఏర్పాటు చేయాలి




హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్) ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అసంఘటిత రంగంలోఉన్న రవాణా కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన మేరకు తక్షణమే సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలనీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు డిమాండ్ చేసారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక రవాణా రంగంలోఉన్న ఆటో, క్యాబ్, డిసిఎం, లారీ, బస్సు డ్రైవర్లు దుర్భరమైన జీవితాలు వెళ్లదీస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లోఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర సమితి హైదరాబాద్, ఇందిరా పార్క్, ధర్నా చౌక్ లో బుధవారం వేలాదిమంది ఆటో డ్రైవర్లతో భారీ ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. జములయ్య అధ్యక్షత వహించగా కూనంనేని సాంబశివ రావు ముఖ్యఅతిథిగా, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ రావు, రాష్ట్ర కార్యదర్శులు సామల భాస్కర్, శోభన్, సాయిలు, హరి సింగ్ నాయక్, క్యాబ్స్ యూనియన్ అధ్యక్షులు బైరగోని రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి తిరుమలేష్ గౌడ్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. ఇమ్రాన్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, యూనియన్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. జంగయ్య తదితరులు వేదికపై ఆసీనులైనారు. ఈ సందర్బంగా కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ 2014 సంవత్సరాలనుండి ఆటో మీటర్ చార్జీలు పెంచకుండా, ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శించారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆటో, క్యాబ్ మీటర్ ఛాగిలు పెంచాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రయాణ సౌకర్యం కోసం కొత్త ఆటో పేర్మిట్లను జారీచేయాలని అయన ప్రభుత్వాన్ని కోరారు. మహిళల ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వల్ల ఆటో, క్యాబ్ డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని, వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు ప్రతి ఆటో డ్రైవరుకు సంవత్సరానికి రూ. 12 వేలు ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని అయన విజ్ఞప్తి చేసారు. రవాణారంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తి పరిష్కరానికి కృషి చేస్తానని కూనంనేని సాంబశివ రావు భరోసా ఇచ్చారు. బి. వెంకటేశం మాట్లాడుతూ ఆటో మీటర్ చార్జీలు వెంటనే పెంచి, అక్రమంగా రోడ్లపై తిరుగుతున్న ఓలా, రాపిడో, ఉబెర్ ద్విచక్ర వాహనాలను నిషేదించాలని అలాగే గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్తగా 20 ఆటో పేర్మిట్లను జారీచేయాలని, స్కూల్ ఆటో, వ్యాన్ లపై ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసుల దాడులను ఆపాలని డిమాండ్ చేసారు. కె. జములయ్య మాట్లాడుతూ 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలనీ, ప్రమాద భీమా రూ. 10 లక్షలు ఇచ్చి, సాధారణ మరణాలకు కూడా వర్తింపజేయాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్ట పోతున్న ఆటో డ్రైవర్లకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్సు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని విజ్ఞప్తి చేసారు. ఈ ధర్నాలో యూనియన్ నేతలు ఏ. బిక్షపతి యాదవ్, కృష్ణ మూర్తి, టి. రాములు, ఎండి. ఒమర్ ఖాన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరులో బోనాల ఉత్సవాలతో సర్వత్రా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది...





-భారీగా తరలి వచ్చిన భక్తులు

-ఘనంగా తొట్టెల ఊరేగింపు

-అమ్మవారికి ప్రత్యేక పూజలు

-ముదిరాజ్ సంఘం ఆవరణలో ధూమ్ ధామ్

-దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ (చిన్నా ముదిరాజ్)

హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

పటాన్ చెరు పట్టణంలో మంగళవారం ఘనంగా బోనాల ఉత్సవాల సంబురాలు అంబరాన్నంటాయి.బోనాల నిర్వహణకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని పలు కాలనీలో గ్రామదేవతలు, బొడ్రాయిలను ముస్తాబు చేశారు.అమ్మవారి ఆలయాలను రంగులతోపాటు రంగురంగుల విద్యుదీపాలతో అలంకరించారు.బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ (చిన్న ముదిరాజ్) అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.వారికి ముదిరాజ్ సంఘం నిర్వాహకులు స్వాగతం పలికి సన్మానించారు.ఈ సందర్భంగా చిన్న ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. అమ్మవారు కరుణించి తప్పక వచ్చే మహమ్మారి నుంచి విముక్తి కలిగించి ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుందని ఆకాంక్షించారు. భక్తులు తెల్లవారుజాము నుంచి ఆయా కాలనీలా గ్రామదేవతల ఆలయాలను దర్శించుకునేందుకు బారులు తీరారాని తెలిపారు. పటాన్ చెరు టౌన్ పలు కాలనీలో బోనాల ఉత్సవాలతో సర్వత్రా ఆధ్యాత్మిక శోభ వెల్లివెరిసిందని సంతోషం వ్యక్తం చేశారు.పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు మధ్య బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా,సంతోషంగా పండగ వాతావరణంలో ముగిశాయని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు అక్కలి శ్రీనివాస్,సోమిత్ ముదిరాజ్,సాయికుమార్ ముదిరాజ్,నితీష్ ముదిరాజ్,గాలయ్య యాదవ్,విజయ్,మల్లేష్ యాదవ్,భువన్,నాగేంద్ర, ఈశ్వర్,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# జే.ఎన్.ఎన్.యు.అర్.ఎం సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులకు పొంచి ఉన్న పెను ప్రమాదం





హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

లిశిధిలావస్థకు చేరిన జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం ఇండ్లను తొలగించాలి

లిచిన్న వర్షానికి పై పెచ్చులు ఊడుతూ

లిడబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలి



సనత్ నగర్ నియోజకవర్గం బన్సిలాల్ పేట్ డివిజన్ బోయగూడా ఐ.డి.హెచ్ కాలనీలో గత తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు జే.ఎన్.ఎన్.యు. ఆర్.ఎం పథకం కింద పేదలకు సింగిల్ బెడ్ రూమ్ లను నిర్మించి అందజేసింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా పురాతనమైన కట్టడాలుగా ఉన్న జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం ఇండ్ల బ్లాక్ నెంబర్లు 10,4,5,6 శిధిల అవస్థలకు చేరుకున్న ఈ ఇండ్ల ప్రమాదకరంగా ఉంటున్న వారి పట్ల శాపాలుగా మారాయి. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని గుప్పుగుప్పుమంటూ నిద్రలేని రాత్రులు గడుపుతున్న వారికి కనువిప్పు ఎప్పుడ అని ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వాలు దృష్టికి తీసుకువెళ్లిన కాలయాపన చేస్తూ వస్తున్న పరిస్థితులను గుర్తు చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుంది మాకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తుంది అనే ఆశ అడి ఆశతో గా మారిందని, అధికారంలోకి రాకపోవడంతో మొండి చేయిగా ఎదురయింది. చిరు వర్షం కురిస్తే చాలు వర్షపు నీరు నిలబడి స్లాబ్ పై పెచ్చులు ఎప్పుడు ఊడుతాయా తెలియని పరిస్థితి కొంతమంది ఆ స్లాబ్ పై పెచ్చులు తలపై పడి ప్రమాదాలకు గురైన సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ పరిస్థితిని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేశం (రాజు) ఐ.డి.ఎచ్ కాలనీ నివాసుల తో కలిసి బుధవారం ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తలసాని. స్థానిక కార్పొరేటర్ తో కలిసి ఐ.డి.యచ్ కాలిని లో ఉన్న శిధిలావస్థకు చేరిన ఇండ్లను స్థానిక నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తో పాటు నాయకులు మీడియాతో మాట్లాడుతూ ఇక్కడి పరిస్థితులు చాలా దారుణమైన స్థితిలో ఉన్నాయని. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఇక్కడ నివసించే నిరుపేద ప్రజలు అంతా కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారు ఎక్కువగా ఉండడం గమనార్ధమని, ఏ క్షణానైనా భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉందని, ప్రమాదాన్ని ముందుగా పసిగట్టి ప్రభుత్వ వెంటనే నిధులు మంజూరు చేసి వీటిని పూర్తిగా నేలమట్టం చేసి తిరిగి అదే స్థానంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వడం వల్ల వారికి లబ్ధి చేకూర్తుందని డివిజన్ అధ్యక్షుడు బి.ఆర్.ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేశం (రాజు) అన్నారు.వీరితోపాటు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మీపతి, నామాల ప్రేమ్ కుమార్, స్థానిక నాయకులు గజ్జల శ్రీనివాస్, శివకుమార్, ఎల్. సురేష్, వినోద్, అబ్బాస్, నాగభూషణం, వెంకట్, బాలరాజ్, కుశాల్, చిన్న, జయరాజ్ తోపాటు స్థానిక మహిళలు తదితరులు ఉన్నారు.

# తహసీల్దార్ రాణా ప్రతాప్ సింగ్ కి ఘనంగా సన్మాన కార్యక్రమం



హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్) కె. రాణా ప్రతాప్ సింగ్ ముషీరాబాద్ మండల్ తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి మర్యాదపూర్వకంగా సన్మానం చేసి కలవడం జరిగింది..కార్యక్రమంలో నారాయణ రెడ్డి, బిస బాలకృష్ణ గౌడ్,నరసింహ ,టీంకు పాల్గొన్నారు ..

# అట్టడుగున ఉన్న మత్స్యకారులను ఆదుకోవడమే సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశం...



తెలంగాణ ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్...

బిఆర్ఎస్ అక్రమాలను వెలికి తీసి విచారణ జరిపించి కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కార్యకర్తలకు ఉపాధి అవకాశం కల్పించాలి....

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులను ఆదుకోవడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశమని తెలంగాణ ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్ బి కాలనీ పోస్ట్ ఆఫీస్ క్వార్టర్స్ పక్కన చైతన్య ఫుడ్ కోర్ట్ సమీపంలోని ఫిష్ మార్కెట్ ను తెలంగాణ ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ఆఫీసర్ పూర్ణిమ సింగ్, డిస్ట్రిక్ట్ ఫిషెర్మెన్ చైర్మన్ మన్నెరాజు, వైస్ చైర్మన్ కాపర్తి కృష్ణ మోహన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిషర్మెన్ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్ లు సందర్శించారు. ఈ సందర్భంగా మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బంది ఉన్నటువంటి ప్రతీ మత్స్యకారున్ని ఆదుకునే విషయంలో కూకట్ పల్లి ఫిష్ మార్కెట్ ను సందర్శించానని, గత ప్రభుత్వంలో చేసినటువంటి ఏ అక్రమాలని వదలం అని అన్నారు. చాలామంది సభ్యులు కానీ వాళ్ళు వ్యాపారం చేసుకుంటున్నారని, ఎవ్వరైనా కూడా నిజమైన మత్స్యకారులను ఇబ్బంది పెట్టి వారి ఆర్థిక పురోగతిని ఇబ్బంది పెడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ మార్కెట్ లో వచ్చే నెలలో సొసైటీ లో సభ్యత్వం ఉన్న ప్రతీ ఒక్క సభ్యుడు ఇక్కడ చేపలు అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోబోతున్నాం అన్నారు. ఎవరైనా సభ్యులుగా లేని ఎంత పెద్ద నాయకుల అండ ఉన్న వారైనా సరే ఇక్కడ చేపలు అమ్మనియ్యమని తెలిపారు. ఆన్లైన్ విధానాన్ని ఏర్పాటు చేసి తద్వారా వారికి సభ్యత్వ కార్డు ఇస్తామని, సభ్యత్వం ఉన్న వాళ్ళకి మాత్రమే ఇందులో స్థానం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఫిష్ మార్కెట్ ను సందర్శించాక ఒకరి పేరు మీద దుకాణం వస్తే ఇంకొకరు అద్దెకు ఇచ్చుకొని మత్స్యకారులకు అన్యాయం చేస్తున్నారని, ఇంకా బిఆర్ఎస్ నాయకుల జులూమ్ ఈ మార్కెట్ లో కనబడుతుందన్నారు. చైర్మన్ అవకాశం తీసుకొని నిష్పక్షపాతంగా విచారణ జరిపించి అన్యాయంగా దుకాణాల్లో ఉండి లబ్ది పొందుతున్న వాళ్ళని, డబ్బులు వసూలు చేస్తున్న వాళ్ళని ఈ సొసైటీ నుండి తీసేసి కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు సొసైటీ సభ్యత్వం కల్పించి ఉపాధి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, సంజీవ్, అరవింద్ రెడ్డి, గంధం రాజు, ఫణి కుమార్, అప్పారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, శ్రవణ్, ప్రకాష్ ముదిరాజ్, అనిల్, మహేందర్, శేఖర్ గజానంద్, శివ చౌదరి, పవన్, అంజి, మహిళా డివిజన్ అధ్యక్షులు రజిత, మారుతీ, సంధ్య, రేష్మ, అరవింద మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మూసాపేట్ సర్కిల్ లో ఉన్న సమస్యలపై జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్ ని కలిసి వినతిపత్రం అందించిన శానిటేషన్ సిబ్బంది...



హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

మూసాపేట్ సర్కిల్ పరిధిలో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలపై కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు తెలంగాణ జి హెచ్ ఎం సి ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఇలమ్ చిరంజీవి ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బందితో మర్యాదపూర్వం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు నెలలుగా సానిటేషన్ కు సంబంధించిన సామాగ్రి (చీపురు కట్టలు, బ్లీచింగ్, సున్నం, పారలు, గంపలు, రేకులు, కొడవాళ్లు) ఇవ్వడం లేదని దయచేసి మీరు చొరవ తీసుకొని గత ఆరు నెలలకు సంబంధించిన సామాగ్రి మొత్తం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన కార్మికులకు ఎస్ఎఫ్ఏ లకు, బిఎల్వోలుగా పనిచేసిన సిబ్బందికి, కొంతమంది ఎస్ఎఫ్ఏలో రూట్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన వారికి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన డబ్బులు ఇవ్వలేదని దయచేసి ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాజ్జ నర్సింహా, రమేష్, సాయి కుమార్, లక్ష్మి పవన్, క్రిష్ణ, కుమార్, దేవరాజ్, మల్లికార్జున్, మల్లేష్ సంజీవ్ కుమార్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ సూపర్డెంట్ డాక్టర్ రాజ కుమారిని కలిసిన బిజెపి నాయకుడు మర్రి పురురవ రెడ్డి





హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

ప్రభుత్వ గాంధీ ఆసుపత్రికి ఇటీవల నూతనంగా నియమితులైన సూపర్డెంట్ డాక్టర్ రాజ కుమారి ని బుధవారం బిజెపి రాష్ట్ర యువ నాయకులు మర్రి పురురవ రెడ్డి బిజెపి పార్టీ శ్రేణులతో ఆమెని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమును అందజేసి శాలువను కప్పి స్వీట్ బాక్స్ ను అందజేసి అభినందనలను తెలియజేసారు. ఈ సందర్భంగా మర్రి పురురవ రెడ్డి మాట్లాడుతూ గాంధీ ఆసుపత్రి మర్చురీ నుండి తరచుగా ఉత్పన్నమయే దుర్వాసన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అలాగే రోగుల సంబంధికుల వాహనాల పార్కింగ్ సమస్యతో పాటు ఆసుపత్రి కి వచ్చే రోగులకు మరింత మెరుగైన చికిత్స అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు గుంటి సత్యనారాయణ, ఎన్.చంద్రపాల్ రెడ్డి, బి.వికాస్, మాంచాల గోపి, ఏ.స్వామి, పిట్ల శ్రీనివాస్, పార్శి పరమేశ్, సగత్ వాళ్ళ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు అర్హులైన లబ్దిదారులకు రుణాలు అందించాలి



మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లాలోని బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో బుధవారం డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చేతి వృత్తుల వారికీ పి ఎం విశ్వకర్మ స్కీం ద్వారా ఆర్థిక సహాయం అందించడం ద్వారా అంతరించి పోతున్న హస్త కళలకు జీవం పోసినట్టు అవుతుందన్నారు. ఈ స్కీం లో దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఆధార్, రేషన్ కార్డులు జత చేసి గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిని జిల్లా స్థాయి లో దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రాష్ట్ర స్థాయి లో గుర్తింపు కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. గుర్తింపు కార్డు పొందిన వారికీ అవసరమైన ఉపకరణాలు పి ఎం విశ్వకర్మ స్కీం ద్వారా మొదటి విడతగా 50 వేలురెండు మూడు విడతలలో లక్ష,రెండు లక్షలు అందజేస్తారు. లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకర్లు తమ పనితీరును మెరుగు పరచుకోవాలన్నారు. పట్టాన ప్రాంతమైన మేడ్చల్ జిల్లాలో యువతకు ఉన్నత విద్యా కై ఎక్కువ శాతం రుణాలు అందించడం ద్వారా యువత ఉన్నత విద్యా ప్రమాణాలను పొంది వారి బంగారు భవిష్యత్తు కు మైలు రాయి అవుతుందన్నారు. రైతులకు పంట రుణాలు, టర్మ్ లోన్ లు, వ్యవసాయ అనుబంధ రుణాలు విరివిగా అందించాలని సూచించారు. ఎస్సి,ఎస్టీ,బిసి, మైనారిటీ , పరిశ్రమలు, డిఆర్ డిఓ తదితర శాఖల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్య, గృహ నిర్మాణం, ఇతర ప్రాధాన్యత రంగాలకు అర్హులైన పేద లబ్దిదారులకు మంజూరు చేయాలనీ కోరారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకోవడానికి అవగాహన కలిగిస్తూ విరివిగా రుణాలు అందించాలని కోరారు. ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిర్ణిత గడువులోగా రుణాలు మంజూరు చేయాలనీ అన్నారు.బ్యాంకులో దరఖాస్తులు పెండింగులో లేకుండా చూసుకోవాలని, తిరస్కరణకు గురైన వాటిని పరిశీలించి తగు రీతిలో బ్యాంకులు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి నెలకొకసారి లేనిచో రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా బ్యాంకర్స్ బెనిఫిషరీ మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరినారు. స్వయం సహాయక సంఘాల రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.. ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత డిజిటల్ లావాదేవీలపై అవగాహనా కలిగించాలని బ్యాంకర్లకు సూచించారు.రెండవ దశరైతురుణ మాఫీ పూర్తయినందున బ్యాంకర్లు పంటరుణాల పునరుద్దరణ వేగవంతం చేయాలన్నారు. అదనపపు కలెక్టరు వివిధ ప్రభుత్వ ప్రాయోజిత పథకాల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్బిఐ ఎజిఎం శ్రీలక్ష్మి శ్రావ్యా, కెనరా బ్యాంకు డిజిఎం, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, ఆర్బిఐ అధికారి పల్లవి , నాబార్డ్ డిడిఎం పి.అఖిల్, కృష్ణకాంత్ రాయ్, జి ఎం డి ఐ సి రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ఈడి బాబు మోజెస్, జిల్లా వ్యవసాయాధికారిణి మేరీ



రేఖ, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి, , ఆయా బ్యాంకుల మేనేజర్లు, ఆర్బిఐ, నాబార్డుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం 200 కోట్లు నిధులు విడుదల చేయాలి డిమాండ్





హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

సికింద్రాబాద్ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 200 కోట్ల నిధులను విడుదల చేయాలని లస్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బోర్డ్స్ క్లబ్ బుద్ధభవన్ వై జంక్షన్ వద్ద ఉన్న సికింద్రాబాద్ 200 సంవత్సరాల వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన స్తుపానికి బుధవారం లస్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.

2006 జూన్ నెల లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి సికింద్రాబాద్ నగరం ఏర్పడి 200 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేసిన వేడుకలకు అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హాజరై సికింద్రాబాద్ కు 200 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అయితే అనంతరం జరిగిన ప్రమాదం లో రాజశేఖర్ రెడ్డి మరణించిన విషయం తెలిసేందే. ఈ వేడుకలు జరిగి దాదాపు 18 ఏళ్ళు పూర్తి కావస్తున్న ఇంత వరకు ఏ ప్రభుత్వలు కూడా చిల్లి గవ్వ విడుదల చేయలేదు అన్నారు.

ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో హైదరాబాద్ నగరానికి 10వేల కోట్లు వీడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం అందులో నుంచి సికింద్రాబాద్ కు 200 కోట్లు కేటాయించి సికింద్రాబాద్ కు న్యాయం చేయాలనీ పవన్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నిధుల కేటాయింపు లో సికింద్రాబాద్ కు అన్యాయం జరుగుతుందని, అందుకే ప్రత్యేక జిల్లా డిమాండ్ చేసూన్నమని ఆయన అన్నారు. ఇటీవల విజయవాడ లో జరిగిన వైఎస్అర్ జయంతి వేడుకల్లో కూడా వారి ఆశయాలకు అనుగుణగంగా నడుచుకుంటానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారాని అందుకే వైఎస్అర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన సికింద్రాబాద్ కు ప్రకటించిన 200 కోట్ల ప్రత్యేక ప్యాకేజి ని అమలు పరచాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో 2006 లో స్థానిక కార్పొరేటర్ గా కార్యక్రమం లో పాల్గొన్న అంతేల్లి మల్లికార్జున్ గౌడ్ నేడు నిర్వహించిన పాలాభిషేక కార్యక్రమం లో పాల్గొనడం విశేషం అని ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు బాలరాజ్ యాదవ్, మిట్టపల్లి బాబురావు,జగ్గయ్య, శైలందర్, జగదీశ్వర్ గౌడ్, వాటర్ వర్క్స్ రిటైర్డ్ ఇంజనీర్ సంగం జగదీశ్వర్, సాధన సమితి సికింద్రాబాద్ నియోజకవర్గం కన్వినర్ కొండల్ వెంకటేశ్వర్ రావు, ముషీరాబాద్ కన్వీనర్ రాజేష్, అశోక్ చారీ, కృష్ణ ముదిరాజ్ రవీందర్ సాగర్, ముక్క శ్రీనివాస్, హరి చారీ, అంబులెన్సు సురేష్, మహేందర్ గౌడ్, తో పాటు పెద్ద సంఖ్యలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుండం శివాలయం అభివృద్ధికి విరాళం అందజేసిన డఫోడిల్స్ స్కూల్ అధినేత



గుడిలో పూజలు చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది- చింతల నరేందర్ డఫోడిల్స్ హైస్కూల్ చెర్మన్

డఫోడిల్స్ విద్యా సంస్థ అధినేత కు అభినందనలు తెలిపిన దేవాలయ కమిటీ

హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

మెట్రో ఉదయం :- గుడిలో పూజలు చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందనినర్సంపేట డఫోడిల్స్ హైస్కూల్ చెర్మన్ చింతల నరేందర్ అన్నారు.కాకతీయుల కాలంలో ప్రకృతి అందాలు చుట్టూ సెలయేళ్ళ నడుమ నిర్మించిన కళా సంపద అభివృద్ధికి నోచుకోక శిధిలావస్థలో చేరుతున్న శ్రీ రాజరాజేశ్వర గుండం శివాలయం అభివృద్ధికీ నర్సంపేట డఫోడిల్స్ విద్యా సంస్థ అధినేత చింతల నరేందర్ రూ, 22,000 వేలు విరాళంగా అందజేశారు. శిల్ప కళకు ఒడి అయిన కాకతీయ కాలంలో కొత్తగూడ మండలం గుండం తిమ్మాపురం సమీపంలో పాఖల సరస్సు శివారు గుండం గుట్టపై నిర్మించిన గుండం శివాలయం ప్రభుత్వం, పురావస్తు శాఖల నిర్లక్ష్యం మూలాన అభివృద్ధికీ నోచుకుపోవడంతో గుండం గ్రామస్థులు కమిటిగా ఏర్పరుచుకొని ధూప దీప నైవేద్యం అందేలా చూస్తున్నారు విషయం తెలుసుకున్న డఫోడిల్స్ హై స్కూల్ ఛైర్మెన్ చింతల నరేందర్ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సంధర్బంగా చింతల నరేందర్ మాట్లడుతూ.. గ్రామాలలో బడి ఎంత ముఖ్యమో గుడి కూడా అంతే ముఖ్యమేనని దేవాలయాలు ఉంటే ఆ గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొని గ్రామం సస్యశ్యామలంతో పాటు సుభిక్షంగా ఉంటుంది అని అన్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు డఫోడిల్స్ విద్యా సంస్థ అధినేత చింతల నరేందర్ కు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల ఎస్ఐగా ధర్మా




హైదరాబాద్, (జులై 31 అక్షరంన్యూస్)

చిట్యాల పోలీస్టేషన్ ఎస్ఐఐగా ఎన్. ధర్మా బుధవారం పోలీస్ స్టేషన్లో విదుల్లో చేరారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన చిట్యాలకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి బద్రతల పరిరక్షణకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన, అసాంఘీక కార్యక్రమాలు జరిగిన పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.

## విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 31: దేశ స్థాయిలో జరిగే పోటీ పరీక్షలకు విద్యార్థులను తీర్చిదిద్దడానికి అవసరమైన విద్యాప్రమాణాలను పెంపొందించడానికి ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.ఉపేంద్రం అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత 5 పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు నేషనల్ అచీవ్మెంట్ సర్వేపై బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేంద్రం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడానికి నవంబర్ నెలలో నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే జాతీయ స్థాయి పరీక్షకు విద్యార్థులను సమాయత్తం చేసేందుకు ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. జాతీయ స్థాయి పరీక్షలో మన రాష్ట్రం విద్యార్థులు మోడల్ ప్రశ్నాపత్రాల ద్వారా అసమన ప్రతిభ కనబర్చేటట్లు శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయ లకు సూచించారు. కార్యక్రమంలో సబ్జెక్ట్ ఆర్పీలు రవిందర్ రెడ్డి, రవిందర్, సీఆర్పీ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ జులై 31/అక్షరం న్యూస్:** కాంగ్రెస్ అధినేత రాహుల్ గాం ధీ ఎన్నికల ముందు రైతులకు రుణమాఫీ పై ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామ ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రా వు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మొ దటి విడత లోరూ లక్ష వరకు 17231 మం ది రైతులకు రుణమాఫీ జరిగిందని రెండవ విడత1.50 లక్షల లోపు 7497 మంది రై తులకు రుణమాఫీ జరిగిందనిఅన్నారు రై తులు సంబరాలు జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు.అదేవిధంగా 2 లక్షల వర కు రుణాలు ఉన్న రైతులకు ఆగస్టు15 వ తేదీ లోపే మూడవ విడత రైతు రుణమా ఫీ అవుతుందని తెలిపారు.రైతుల సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వ ధేయమని, దేశంలో గ తంలో ఏ ప్రభుత్వం చేయని విదంగా తెలం గాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తుందని అన్నారు. రుణమా ఫీ కానీ రైతులు తమ దృష్టికి తీసుకురావా లని ఆయన సూచించారు.

## పీకే రామయ్య క్యాంపులో కార్డెన్ సర్చ్



**జ్యోతి నగర్ జులై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి సమీపంలోని పీకే రామయ్య లేబర్ క్యాంప్ లో బుధవారం తెల్లవారుజామున రామగుండం కమిషనరేట్ ఏ ఎస్ పి రమేష్ ఆధ్వర్యంలో రామగుండం సర్కిల్ పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. కాలనీ నీ చుట్టుముట్టి ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సరైన పత్రాలు లేని వాటిని గుర్తించారు. స్థానికులను బయటకు పిలిపించి సమావేశం నిర్వహించి సైబర్ నేరాల గురించి వివరించారు. దొంగతనాలు చేసే వారిని కొత్త వారిని గుర్తించాలని అనుమానం వస్తే 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఎస్సై సతీష్ సమ్మయ్య వెంకట్ ఇతర పోలీసులు పాల్గొన్నారు.

## డిఈఓపై చర్యలు తీసుకోవాలి

**- అక్రమంగా నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాలపై, సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి దుర్గం మురళి నేత**




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 31(అక్షరం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా లో అక్రమంగా డిఈఓనిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాల పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులను పట్టించుకోని జిల్లా విద్యాశాఖాధికారి పై చర్యలు తీసుకోని ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని మహబూబాబాద్ జిల్లా నేత కాని కుల సంఘం అధ్యక్షుడు దుర్గం మురళి నేత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పేద మధ్య తరగతి విద్యార్థులు చదుతున్న ప్రభుత్వ పాఠశాలలోఉపాధ్యాయులు సరైన సమయానికి రాకుండా వాళ్ళుకు ఇష్టమైనటువంటి సమయాన్ని అనుసరిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోలేదని విద్యాశాఖ జిల్లా అధికారి రామారావు పై చర్యలు తీసుకోవాలని అదే విధంగా ప్రైవేటు పాఠశాల అక్రమంగా ఫిజులు వసూలు చేస్తుఉంటు ఇష్టానుసారంగా పిల్లల తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకోస్తున్న యాజమాన్యం పై ఎలాంటి పట్టింపు లేకుండా ప్రవర్తించే జిల్లా విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలని నేత కాని కుల పక్షాన కోరడం జరిగింది లేని పక్షంలో వివిధ ప్రజా సంఘాలను కలుపుకోని కలేక్షరేట్ ముట్టడి కార్యక్రమానికి పీలుపునిస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన ఆదివాసి ఉపాధ్యాయులు



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 31(అక్షరం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలానికి నూతనంగా వచ్చిన SI కుషల్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలవ తో సత్కారం చేసిన కొత్తగూడ, గంగారం మండలాల ఆదివాసి ఉపాధ్యాయ సంఘ నాయకులు - ఈ కార్యక్రమం లో ATF జిల్లా నాయకులు -కల్తీ. ఎల్లయ్య, చాట్ల. పొట్టయ్య, కల్తీ. ఆనందరావు, చాట్ల. నాగేశ్వర్ రావు,సిద్దబోయిన. నాగేశ్వర్ రావు, చుంచ. మహేందర్, మోకాళ్ళ. సమ్మయ్య, బర్ల. రవి, మొదలగు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## ఆటో డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న కమాన్‌పూర్ పోలీసులు..



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 31 అక్షరం న్యూస్:** ఆటో డ్రైవర్లు తమ హక్కుల సాధన కోసం హైదరాబాద్ అసెంబ్లీ కి తరలి వెళ్తారనే కారణంగా కమాన్ పూర్ మండలంలోని ఆటో డ్రైవర్లను బుధవారం కమాన్ పూర్ పోలీస్లు అదుపులోకి తీసుకున్నారు. అదుపులో కి తీసుకున్న వారిలో కమాన్ పూర్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మట్ట నరసయ్య, మాజీ వైస్ ప్రెసిడెంట్ కాస రవి, వైస్ ప్రెసిడెంట్ పోల్దాసరి సంపత్,ప్రధాన కార్యదర్శి మేడ తిరుపతి, క్యాషియర్ జంగపల్లి తిరుపతి, కార్యవర్గ సభ్యులు సుంచు శీను, పటాన్, అఫ్జల్,ఎండి ముజ్జు,కందుల నర్సింగం, మానవ ఓదెలు, భోగి శ్రీహరి, పెనుగొండ సతీష్,డి శంకర్, సుంకిత ప్రతాప్, కేసేట్టి రమేష్, ఎండి అమీర్ ఖాన్, రెబల్ రమేష్,ఎండి కాజా, ఎండి తాజ్ బాబా, శ్రీనివాసు, సాగర్ల సాగర్,ఆడెపు శేఖర్, మనకు మల్లేష్,ఆడపు సారయ్యా, సంగీత సదానందం, భోగి రమేష్,లడ్డు శ్రీనివాస్, శ్రీధర్ లు ఉన్నారు.

# రామగుండం కమీషనరేట్‌లో ఘనంగా 75వ వన మహోత్సవం






**జ్యోతి నగర్ జులై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ప్రతి ఒక్కరు ఈచ్ వన్ ప్లాంట్ వన్ అనే నినాదం తో మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో బాగంగా ఈరోజు రామగుండము పోలీస్ కమీషనరేట్ ఆవరణలో రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పోలీస్ అధికారులు, విద్యార్థిని విద్యార్థులతో తో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... జీవరాశి మనుగడ, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యలతను కాపాడటం లలో మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. మొక్క చెట్లుగా ఎదిగి అవి కార్బన్ డై ఆక్సైడ్ తీసుకోని మనకు తిరిగి ఆక్సిజన్ అందించి మనల్ని కాపాడేందుకు అంతగా కృషి చేస్తుందని అన్నారు. భూ భాగములో జీవ కోటికి అత్యంత అవసరైమన వాటిలో మొక్కలు ప్రధానమైనవనీ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలన్న, వర్షాలు కురవాలన్నా, కాలుష్యం నివారణ చేయాలన్న చెట్లు నాటడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. మొక్కలు నాటడం వలన పచ్చదనాన్ని పెంచి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందన్నారు. పచ్చదనం లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడి ప్రతి ఒక్కరు అనారోగ్యం పాలవుతున్నారని, మొక్కల పెంపకంతో మానవ మనుగడ సాగుతుందని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని, మనల్ని మనం కాపాడుకోవడం కోసం , భావితరాలకు సమతుల్య వాతావరణం చక్కటి ఆహ్లాదకరమైన వాతవరణం అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఇతరులతో కూడా చెట్లను నాటెల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, టాస్క్ ఫోర్ సి ఏ సి పి మల్లారెడ్డి, సి సి ఎస్ ఏ సి పి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్, కమీషనరేట్ పరిధి సీఐఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, మధు, వామన మూర్తి, సూపరింటెం డెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్, అటవీ శాఖ అధికారులు, రామగుండం ప్రభుత్వం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 31 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు మధు మహేష్ 54 వ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏసిపి శేషాద్రిని రెడ్డి చేతుల మీదుగా 60 మంది విద్యార్థిని, విద్యార్థులకు 420 ఫార్మెటివ్ అసైన్ మెంట్ బుక్కులు మరియూ పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ మిత్రులతో కలిసి ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు అదేవిధంగా ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా ఉండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గొంగళ్ళ కుమార్ మాట్లాడుతూ కోవిడ్ సమయం నుండి నేటి వరకు 1192 రోజులుగా నిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ట్రస్ట్ ను ఆశ్రయించిన వారికి లేదనకుండా దాతల సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ జన్మదిన సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో ఇంకా ఎంతో మందికి సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ సభ్యులు నగుబోతు రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తోట రాజు, నక్క వేణు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, గొండ ప్రసాద్, నక్క అశోక్, పాఠశాల సిబ్బంది యాదగిరి, కిషన్, బాలరాజు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియూ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుకనూరు మహిళా సహకార డెయిరీ 22వ వార్షికోత్సవం



**- పాడి రైతులకు 11.57 కోట్ల బోనస్**

**- స్వకృషి స్థానంలో "ముల్కనూర్" పేరుతో కొత్తలోగో**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 31(అక్షరం న్యూస్):** స్వకృషి ములుకనూరు మహిళ డెయిరీ లోగో 'ముల్కనూర్' పేరుతో తల్లి ప్రేమంత స్వచ్ఛత ఉపశీర్షికతో సరికొత్తగా ఆవిష్కరించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో డెయిరీ ప్రధాన కార్యాలయ ఆవరణలో 22 వ వార్షిక మహాసభ బుధవారం నిర్వహించారు. డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధన శ్రీ అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్య అతిథిగా ములుకనూరు సహకార సంఘం అధ్యక్షుడు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా సభ్యుల ఆమోదంతో డెయిరీ నూతన లోగోలు ఆవిష్కరించి మాట్లాడారు. పాడి రైతులకు 11.57 కోట్ల బోనస్ పంపిణీ చేయనున్నట్లు డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ తెలిపారు.డెయిరీ అధ్వర్యంలో 203 పాల ఉత్పత్తి సంఘాలు, 23వేల 827 మంది సభ్యుల సహకారంతో ఆర్థికాభివృద్ధి దిశగా అనేక విజయాలు సాధించమని అన్నారు. ఉత్తమ సంఘాలు వంగర పాల పరిమాణం, భీమదేవరపల్లి సహకార పద్దతులు, కాశగూడెం సభ్యుల లావాదేవీలు, ఉల్లంపల్లి పాడి పశువుల నిర్వహణ, మర్రిపల్లి గూడెం సంఘ ఆర్థిక లావాదేవీల అంశాలను పరిగణలోకి తీసుకుని జ్ఞాపికలు అందజేసారు. అత్యధిక పాలు సరఫరా చేసిన సభ్యులు గోపాల్ పూర్ కు చెందిన గుజ్జేటి సరిత, ములుకనూరు కు చెందిన అలుగు రజిత, పెర్కపల్లికి చెందిన పోతరాజు రాజమణిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డెయిరీ జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, ఆయా సంఘాల అధ్యక్షులు, పాడి రైతులు, డెయిరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# చెత్త ట్రాక్టర్ రాక ఇబ్బంది పడుతున్నా రత్నంపేట గ్రామ ప్రజలు





**- రత్నంపేట గ్రామంలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించింది.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 31 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో గత పదిరోజుల నుంచి గ్రామంలో చెత్త ట్రాక్టర్ రాకపోవడం వల్ల గ్రామస్తులు చెత్తను ఎక్కడ పోయాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారు. రత్నంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి ఎందుకు తిరగడం లేదని అడిగితే, గ్రామపంచాయతీలో డబ్బులు లేవని సమాధానం ఇస్తున్నారు.

రత్నంపేట గ్రామంలో పరిపాలన పర్యవేక్షణ లేకపోవడం వల్ల పారిశుద్ధ్యం, పూర్తిగా లోపించింది. రత్నంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇంటి పన్నులు, నీటి పన్ను వసూలు చేయడంలో పూర్తిగా విఫలమైనారు. అభివృద్ధి కుంటుపడింది. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారి దృష్టి పెట్టి, గ్రామస్తులు సమస్యలతో ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తుడిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి పరామర్శ



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 31(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రేణికుంట్ల శ్రీనివాస్ కుటుంబాన్ని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ బుధవారం పరామర్శించారు. పెద్ది వసంత ట్రస్ట్ సహకారంతో 50 కిలోల బియ్యం అందజేసారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆడెపు వెంకటయ్య, గట్టు ప్రభాకర్, గడ్డ అయిలయ్య, మండల సమ్మయ్య, అరుకాల కొంరయ్య, గడిపె మొగిలి, మోరె ఎల్లమ్మ, వల్లెపు మహేందర్, తూముల రాజమౌళి, గడిపే బిక్షపతి, సుంచు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ దేశచరిత్రలోనే రికార్డు

**- కాంగ్రెస్ పార్టీ నాయకుడు: వడ్డేపల్లి సుభాష్ రెడ్డి**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 31/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్ర భుత్వం రైతులకు 1లక్ష,1 లక్ష యాభై వేల రూపాయలు జూలై నెలలోనే మాఫీ చేసి మిగిలిన రెండు లక్షల రూపాయలు రుణ మాఫీతో కలిపి మొత్తం31 వేల కోట్ల మాఫీ పూర్తి చేసి తెలంగాణ రై తుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుంటా మని కాంగ్రెస్ పార్టీ ఎల్ల రెడ్డి అసెంబ్లీ నియో జకవర్గ నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అన్నారు బుధవారం తన నివాసం వద్ద ఏ ర్పాటుచేసిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూస్వతంత్ర భారత చరిత్రలోనే ఇ ప్పటి వరకు ఏరాష్ట్రం తలపెట్టలేనంత పెద్ద మొత్తంలో రైతులకు రుణమాఫీ చేస్తూ తె లంగాణ ప్రజాప్రభుత్వం రికార్డు నెలకొల్పిం దన్నారు స్వల్ప వ్యవధిలో ఇంత పెద్ద మొ త్తంలో రైతులకు రుణమాఫీ చేసే రికార్డు తె లంగాణ ప్రజాప్రభుత్వానికి దక్కడం గర్వం గా ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వంరుణమాఫీ ప్రక్రియను రాజకీయ ప్ర యోజనాల దృష్టితో చూడబోదని అ న్నదా తలు బాగుండాలన్నదే తమ విధానమని నాటి నెహ్రూ కాలం నుంచీ నేటి రాహుల్ గాంధీ తరం వరకు కాంగ్రెస్ పార్టీ చరిత్ర పొ డవునా రైతు పక్షపాతిగానే కొన సాగుతోం దని గుర్తుచేశారు.తెలంగాణలో గత ప్రభు త్వం పదేండ్లలో పట్టుమని లక్ష రూపాయా ల రుణమాఫీ కూడా సజావుగా చేయలేక పోయిందని, గత పాలకులు రాష్ట్రంపై మో పిన అప్పుల భారాన్ని నిభాయిస్తూనే కాం గ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రూ.2లక్షల రు ణమాఫీని అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగం పరంధాములు హఫీజ్ పటేల్ చిరంజీవులు కాశీరాం జైపాల్ రెడ్డి భూషణం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అధికారుల నిర్లక్ష్యం

**- ప్రభుత్వ అధికారులు ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోరా?**



**మహబూబాబాద్ జిల్లా /గంగారం/ జూలై 31(అక్షరం న్యూస్):** గంగారం మండలం లోని మారుమూల గ్రామమైన దుబ్బగూడెం కోమట్లగూడెం రోడ్డులు మొత్తం పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గుతగుంతలుగా కోట్టుపోయిరోడ్డులు సైడు పగుళ్ళు తెలమ్ ఈరోడ్డులు ఇలా ఉండట వల్ల కానీసం అంబులెన్స్ వెళ్ళాటానికి కుడా ఇబ్బందికరంగా ఉంది కావున తక్షణమే అధికారులు స్పందించి మైనర్ రిపేర్ చేయించలని దుబ్బగూడెం కోమట్లగూడెం రోడ్డులు మొత్తం నేరుకుర్చిన భారీ వర్షాలకు దామేజ అయినది కావున తక్షణమే అధికారులు స్పందించి మైనర్ రిపేర్ చేయించలరని దుబ్బగూడెం కోమట్లగూడెం గ్రామస్థులు కోరడమైనది పై అధికారులు స్పందించి తక్షణమే మైనర్ రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు.

## పారిశుధ్యం, పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి

**- ఎంపీడీవోకు బీజేపీ నాయకుల వినతి**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 31 (అక్షరం న్యూస్):** ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఎదురైన దోమలను నియంత్రించి వ్యాధులబారిన పడకుండా ప్రజలను కాపాడాలని వేములవాడ రూరల్ ఎంపీడీవోకు వట్టెముల గ్రామానికి చెందిన బీజేపీ యువనాయకులు మంద శేఖర్ గౌడ్ బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు వారి రక్షణ నిమిత్తము చేతి గ్లౌస్ లు, మాస్కులు ఇచ్చి వారిని కాపాడుకోవాలని కోరారు. వర్షాలకు గ్రామంలో విధులు బురద మయమై దోమలు బాగా పెరిగిపోయాయని, దీనిపై స్పందించి దోమల నివారణ చర్యలు చేపట్టి, ప్రజలు వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని కోరారు. అలాగే వట్టెముల గ్రామంలో డ్రై డే ను నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతున్నామని, నిరంతరం కష్టపడి పని చేసే పారిశుద్ధ్య కార్మికుల రక్షణ కొరకు గ్లౌస్ లు, మాస్కులు ఇవ్వాలని, వారికి ప్రభుత్వం తరపున ప్రత్యేక వైద్య సదుపాయాలు అందించాలని విన్నవించారు.

# కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణపై కసరత్తు..

**- తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం..**
**- ఆగస్టు 20లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని తీర్మానం..**



**ఖమ్మం/ తల్లాడ జూలై 31 (అక్షరంన్యూస్) ఖమ్మం :** కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణ పై ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశము బుధవారం నిర్వహించింది. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు ఆగస్టు నెల 20వ తేదీ లోపు నిర్వహించాలని తీర్మానించారు. అదేవిధంగా త్వరలోనే మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి కబడ్డీ పోటీల నిర్వహించాలని అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే నిర్వహణ ఏర్పాట్ల పై దృష్టి సారించాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలు కూడా ఖమ్మం వేదికగా నిర్వహించాలని తీర్మానించారు. అసోసియేషన్ బలోపేతం అవ్వడం ద్వారా కబడ్డీ క్రీడను మరింత వెలుగులోకి తీసుకుని రావొచ్చని సభ్యులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల కృష్ణ ఫర్ బాబు, సామినేని హరిప్రసాద్ , మోతారపు సుధాకర్ , పిచ్చయ్య , మేకల మల్లిబాబు, నాగార్జున రెడ్డి , అయితం రాజు డాక్టర్ సుధాకర్ , ప్రసాద్ రావు, వెల్లంకి స్వామి, మోదుగు మోహన్ రావు, సిహెచ్. సుధాకర్ , వి. సత్యనారాయణ , కె. లాలయ్య మల్లేష్ , చిలకా రాములు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడికి బిఆర్ఎస్ నాయకులతో ఘన సత్కారం





**- డాక్టర్ వాసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అక్రమ్ ను సన్మానించిన బి ఆర్ ఎస్ నాయకులు.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ ఎన్నికలలో అధ్యక్షుడిగా గెలు పొందిన మహబూబ్ అలీ (అక్రమ్) టిఆర్ఎస్ నాయకులు శాలువాతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ వాసాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మొహమ్మద్ అక్రం ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ వాసాల శ్రీనివాస్, తోపాటు బొజ్జ శ్రీనివాస్, అజీమ్,యూత్ పర్శరములు,అనిల్,శ్రీనివాస్,హఫీజ్, పాషా, అస్లం,సాజిద్,సమీర్, జాయెద్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

# జక్కంపూడి కృష్ణమూర్తి సతీమణి ప్రేమలత కన్నుమూత..









**ఖమ్మం/ తల్లాడ జూలై 31 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి సతీమణి, బిల్లుపాడు గ్రామం మాజీ సర్పంచ్ జక్కంపూడి ప్రేమలత మంగళవారం మృతి చెందారు. గత నాలుగు రోజుల క్రితం కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మృతి మరవక ముందే మాజీ సర్పంచి మృతి చెందటంతో గ్రామంలో విషాదఛాయలు ఆలుముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు ఆమే మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, తెదేపా రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం, స్థానిక నాయకులు నివాళులు అర్పించారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిని నాయకులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, దుండేటి వీరారెడ్డి, దిరిశాల నరసింహారావు, హనుమోలు బుద్ధిసాగర్, రామప్పారావు తదితరులు ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తీవ్ర అన్యాయం

**- స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలి....**
**- కేంద్ర బడ్జెట్ ను సవరించి వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలి....**
**- పంటల భీమా పథకంలో కూడా నిధులు కోత పెట్టారు సీపీఐ మండల కార్యదర్శి: వీసంశెట్టి పూర్ణచంద్రరావు**
**- కేంద్ర బడ్జెట్ ప్రతులు దగ్ధం చేసిన రైతు సంఘం నాయకులు....**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.31/ అక్షరం న్యూస్:** 2024-25 సంవత్సరానికి పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసేసిందని సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఆరోపించారు. రైతు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌ను సవరించి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐ.కె.ఎస్) ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకున్నది విమర్శించారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చేందుకు ఈ బడ్జెట్ పూనుకోలేదు, పైగా ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టేందుకు పూనుకున్నది అన్నారు. 14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థిక మంత్రి ప్రకటించారుకానీ, స్వామినాథన్ కమీటి సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించలేదని విమర్శించారు. కొనుగోలుకు చట్టబద్ధత కల్పించాలిని, ఎరువుల సబ్సిడీకి కేటాయించాల్సిన పద్దుకు కోత విధించిందిని, కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం దేశంలో సగం మందికి పైగా ఉపాధిని చూపిస్తున్న వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించేందుకు కూడా సిద్ధం కావడం లేదని విమర్శించారు. రుణమాఫీ ప్రస్తావనే తీసుకురాలేదునీ , సహకార రంగాన్ని బడా కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నది అన్నారు. ఆహార సబ్సిడీగానీ, వడ్డీమాఫీ పథకానికి గానీ, వ్యవసాయ పరిశోధనలకు గానీ, పెరిగిన బడ్జెట్‌కు అనుగుణంగా కూడా నిధులు పెంచలేదు, వడ్డీమాఫీ పథకానికి 2022-23 సంవత్సరంలో రూ.23,000ల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు రూ.22,600 కోట్లు మాత్రమే కేటాయించింది తెలిపారు. రీసెర్చ్ కొరకు 2022-23 సంవత్సరంలో రూ.1836 కోట్లు ఖర్చుచేస్తే ఇప్పుడు రూ.1200 కోట్లు మాత్రమే కేటాయించారునీ, రీసెర్చ్ మొత్తాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్తున్నారు అన్నారు. పంటల భీమా పథకంలో కూడా నిధులు కోత పెట్టారుని, ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకాన్ని భీమా కంపెనీలకు కాకుండా రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలన్న రైతుల డిమాండ్ నెరవేర్చే ప్రయత్నం చేయలేదు విమర్శించారు. రైతులకు పెన్షన్ ఇవ్వాలన్న డిమాండ్‌ను కూడా నెరవేర్చలేదుని, ఉపాధిహామీ పథకానికి కోతలు పెట్టిందిని, తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేసేందుకు పూనుకోలేదుని, సాగునీటి ప్రాజెక్టులలో పాలమూరు, రంగారెడ్డితో సహా ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వలేదుని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు, ఇక్కడి నుండి ఎన్నికైన 8 మంది పార్లమెంట్ సభ్యులు కేంద్రంపై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, రైతు సంఘం జిల్లా నాయకులు శనగారపు శ్రీనివాస్, బానోతు రంజిత్, భూక్య విజయ్, బాదావత్ శ్రీను, ప్రజాసంఘాల నాయకులు అన్నారు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వైఎస్ గిరి, వేములపల్లి శేఖర్, %ంఎ% లాల్ పాషా, కోమటి శ్రీనివాసరావు, సురేష్, కోటి నాగేశ్వరరావు, బావ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609